# వాస్తవం డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం 18.07.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## అవసరమైతే ఆత్మగానైనా తిరిగొస్తా.. సోనమ్ వాంగ్‌చుక్



**న్యూఢిల్లీ :** పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణ కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్ చుక్ ఆరోగ్యంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఆయన దీక్ష శుక్రవారం 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20న కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించే పార్లమెంట్ మార్చ్ వరకు తాను ప్రాణాలతోనే ఉంటానని చెప్పారు. అది సాధ్యం కాక పోతే ఆత్మగానైనా తిరిగి వస్తానని చెప్పారు. 'బయటకు నేను బలహీనంగా ఉన్నాను కాని లోపల ఎంతో బలంగా ఉన్నాను. మీరంతా బయట, లోపల బలంగా ఉన్నారని నేను నమ్ముతున్నాను. మనకు ఈ శక్తి ఈ నెల 20 వరకు కావాలి' అని అన్నారు.

# జర్నలిజానికి చీడ




## ■ తన పేరే రాసుకోలేనివారికి అక్రిడేషన్లా?

## ■ జారీ అయిన ప్రతి అక్రిడేషన్ కార్డుపైన విచారణ చేయాలి

## ■ నకిలీలను ఏరివేసే దమ్ము ఉన్నది ఎవరికి?

## ■ ఏరివేయకపోతే ఆగమే

10

**ఇప్పుడు అక్రిడేషన్లు అంగట్లో సరుకుగా మారాయి. రూ.30 నుంచి 50 వేలు చెల్లిస్తే అక్రిడేషన్ దొరుకుతోంది. ఆటోడ్రైవర్లు, చికెన్ కొట్టేవారు,మటన్ కొట్టేవారి చేతుల్లో కూడా నేడు అక్రిడేషన్లు చేరిపోయాయనే ఆరోపణలు ఉన్నాయి.ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిలో జర్నలిస్టు అంటే ఎవరు? ఎవరికి అక్రిడేషన్? అనే విషయమే కాకుండా అసలు జర్నలిస్టుల గుర్తింపునకు అక్రిడేషన్ అనే కొలమాణం అనేది అవసరమా? అనే విషయాల మీద ప్రభుత్వం ఖచ్చితంగా అధ్యయనం చేయాలి. ఇందుకోసం సీరియస్‌గా ఒక విధివిధానాలను రూపొందించాలి.ఏ విధివిధానం రూపొందించినా.. అందులో అంగట్లో అమ్మకాలు అనే ప్రక్రియకు తెరలేవకుండా ఉండాలి.**

**జర్నలిజం అంటే** కేవలం డబ్బులు సంపాదించే వృత్తి కాదని..అది సమాజానికి ఉప యోగపడే ప్రవృత్తి అని నమ్మేవారి స్థానంలో కేవలం ధనార్జనే ధ్యేయంగా, రాజకీయ పార్టీల ప్యాకే జీల్లో వారికి కొమ్ముకాస్తూ జర్నలిజం ముసుగేసు కుని ఇదే జర్నలిజం అని చెబుతూ ప్రపంచాన్ని నమ్మిస్తూ అసలైన పాత్రికేయాన్ని నాశనం చేస్తున్న పరిస్థితులను ఇప్పటికైనా ప్రభుత్వం,అన్ని జర్నలిస్టు సంఘాలు సీరియస్‌గా గమనించాలి.జర్నలిజం మనుగడ కోసం ఖచ్చితంగా విధివిధానాలను రూపొందించి అక్రిడే షన్ ముసుగులో జర్నలి స్టులుగా చెలామణిలోకి చేరిన నకిలీ పాత్రికే యులను ఏరివేయాలి.ప్రభుత్వం జారీ చేసిన ప్రతీ అక్రిడేషన్ కార్డుపై క్షుణ్ణంగా విచారణ చేయాలి. అక్రిడేషన్ పొందిన వ్యక్తి వ్యక్తిగత వ్యవహారాలతో పాటు అతని చదువు, సమర్పించిన విద్యార్హత సర్టిఫికెట్లు నిజమైనవి అవునా? కాదా? అని పరిశీలించాలి. ఎందుకంటే ఇప్పటికే నకిలీ విద్యా ర్హతలతో చాలామంది అక్రిడేషన్లు అందుకున్నారు. ఇలాంటి వాటన్నింటిపైన విచారణ చేయాలి. అదే విధంగా అక్రిడేషన్ అందుకున్న వ్యక్తి ఏ మండలం లేదా ఏ జిల్లా ఏ హెూదాలో తీసుకున్నారు? తీసుకున్న వ్యక్తి నిజంగా ఆ మండలంలో ఎన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు? ఏ ప్రతికల్లో పనిచేశారు? రాసిన వార్తలు ఏంటి? నిజంగా తను చేసే పత్రిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తోందా? లేదా? అదేవిధంగా అక్రిడేషన్‌దారుకి స్వంత ఇల్లు ఉందా? అతని ఆస్తి ఎంత? ఇలా ప్రతీ అంశంపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ఇదంత ఏమంత పెద్ద కష్టంకాని విషయమే. ఎందుకంటే జనగణన,కులగణన అని కోట్లాది మంది వివరాలు సేకరించగలిగినప్పుడు కేవలం 30 నుంచి 40వేల అక్రిడేషన్ పొందిన వారి వివరాలను ప్రభుత్వం సేకరించలేదా? ఎందుకంటే ఇప్పుడు ప్రభుత్వం అందజేసిన అక్రిడేషన్‌లలో కనీసం 40శాతం అక్రిడేషన్లు నిజమైన జర్నలిస్టుల చేతిలో లేవన్నది అన్నివర్గాల నుంచి ఉన్న ఆరో పణ.ఒక ఇంట్లో భార్య,పిల్లలకు అక్రిడేషన్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు కూడా అక్రిడేషన్లు,లారీ డ్రైవర్లు,చికెన్ సెంటర్ల నిర్వాహకులకు అక్రిడేషన్లు, కిరోసిన్ దందా నిర్వాహకులు,పీడిఎస్ బియ్యం దందాదారుల చేతిలో అక్రిడేషన్లు..ఇంత దౌర్భాగ్యం ఉన్నప్పుడు దాన్ని సరిచేయ లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమే.వందల కోట్ల రూపాయ లతో ఆ సిటీ నిర్మిస్తాం..మూసీ ప్రక్షాళన చేస్తాం అంటూ అసా ధ్యంలా కన్పించే పనులను పూర్తి చేస్తామని ధీమాతో గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం 30 నుంచి 40 వేల వరకు జారీ చేసిన అక్రిడేషన్లపై నిజా యితీగా నిష్పక్షపాతంగా ఎలాంటి రాజకీయ ప్రలో భాలకు లొంగకుండా విచారణ చేసి జర్నలిజాన్ని కాపాడలేరా?

## మంథనిలో న్యాక్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

### భవనానికి రూ 20 కోట్లు మంజూరు



**హైదరాబాద్, జూలై 17 :** పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పా టుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. భవన నిర్మాణానికి రూ. 20కోట్లు మంజూరు చేసింది. రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి వికా స్ రాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. న్యాక్ సెంటర్ కేటా యించడంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తంచేశారు.సీఎం రేవంత్ రెడ్డి, మం త్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. స్వల్ప, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితోపాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకా శాలు దక్కనున్నట్టు వివరించారు.

## వందేమాతరాన్ని అవమానిస్తే జైలుకే..

### చట్టాన్ని సవరిస్తూ బిల్లు ప్రవేశపెట్టనున్న కేంద్ర ప్రభుత్వం

### డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులపై వ్యూహాత్మక వైఖరి



**న్యూఢిల్లీ, జూలై 17 :** జాతీయ గేయం వందేమాతరాన్ని అవ మానించినా, ఆలాపనను అడ్డుకున్నా ఇకపై వాటిని శిక్షా ర్హమైన నేరంగా పరిగణిస్తారు. ఈ మేరకు పార్ల మెంట్‌లో కేంద్రం ఒక బిల్లును ప్రవేశపెట్టనుంది. అలా చేస్తే మూడేం డ్ల శిక్ష, జరిమానా లేదా రెండూ విధిం చేలా జాతీయ గౌరవ చట్టం 1971ను సవరించనుంది. ఈ చట్టం జాతీ య గీతానికి, జాతీయ జెండాకు, రా జ్యాంగానికి ఉన్నత స్థాయి హోదా ఏ విధంగా ఇస్తుందో, జాతీయ గేయానికి కూడా చట్టపరంగా అటువంటి హోదానే కల్పిస్తుంది. ఈ నెల 20 నుంచి ప్రారంభ మయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో దీనిని ప్రవేశ పెడతారు. ఉభయ సభల ఆమోదం పొందితే, జాతీయ గేయాన్ని అవమానపర్చడాన్ని ఇకపై నేరంగా పరిగణిస్తారు.ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐదు కొత్త బిల్లులతో పాటు రెండు పెండింగ్ బిల్లులను కేంద్రం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లుల గురించి ప్రభుత్వం అఖిలపక్ష సమావేశంలో వివరిస్తుందని భావిస్తున్నారు. కాగా, ఇటీవల పార్ల మెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టి అభాసుపాలైన మోదీ ప్రభుత్వం ఈ సారి చాలా గుంభనంగా, వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నది.

## ఓటర్ జాబితాలో పేరు లేకుంటే

# పౌరసత్వం కోల్పోయినట్టు కాదు

### సుప్రీంకోర్టు పునరుద్ఘాటన

**న్యూఢిల్లీ, జూలై 17 :** ప్రత్యేక సమగ్ర సవ రణ(సర్) తర్వాత ఓటర్ల జాబితా నుంచి పేరును తొలగించినంత మాత్రాన పౌరస త్వాన్ని కోల్పోయినట్లు కాదని సుప్రీంకోర్టు శుక్రవారం మౌఖికంగా పునరుద్ఘాటిం చింది. పౌరసత్వాన్ని నిర్ణయించే అంతిమ అధికారం భారత ఎన్నికల సంఘానికి లేదని, అలాగే ఓటర్ల జాబితా నుండి పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వా న్ని కోల్పోయినట్లు కాదని బీహార్ సర్ తీర్పులో తాము స్పష్టం చేశామని సుప్రీం కోర్టు పేర్కొంది. సర్ తర్వాత ఓటర్ల జాబితాలో పేర్లు లేని వ్యక్తుల అప్పీళ్లను విచారించే అప్పిలేట్ ట్రిబ్యునళ్లలో విచా రణ ప్రక్రియను క్రమబద్ధీకరించాలని కోరుతూ ప్రసేన్‌జిత్ బోస్ దాఖలు చేసిన పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వీ మోహనలతో కూడిన ధర్మాసనం విచారించింది. 19 అప్పిలేట్ ట్రిబ్యునళ్ల ఎదుట(వీటి నుంచి ఇద్దరు న్యాయమూర్తులు రాజీనామా చేశారు) 34 లక్షల అప్పీళ్లు ఇప్పటికీ పెండింగ్‌లో ఉ న్నాయని పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ కోర్టుకు తెలిపారు.ఇప్పటి వరకు సుమారు 38,000 అప్పీళ్లపై మాత్రమే నిర్ణయం తీసుకున్నారని, వాటిలో కనీసం 70 శా తం అప్పీళ్లపై సానుకూలంగా తీర్పు వచ్చిందని ఆయన చెప్పారు. అప్పీళ్లు పెండింగ్‌లో ఉండగానే ఓటర్ల జాబితా నుండి పేర్లు కోల్పోయిన వారికి ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్), అన్నపూర్ణ యో జన వంటి సంక్షేమ పథకాల ప్రయోజ నాలను నిరాకరిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేసిందని సీనియర్ న్యాయవాది పేర్కొన్నారు. అంతే గాకుండా అటువంటి వ్యక్తులకు కుల ధ్రువీకరణ పత్రాలను కూడా నిరాకరి స్తున్నారని ఆయన చెప్పారు. ఈ సంద ర్భంగా జస్టిస్ బాగ్చీ మాట్లాడుతూ బీహార్ సర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, పౌరసత్వాన్ని నిర్ణయించే రా జ్యాంగబద్ధమైన అధికారం ఈసీఐకి లేదని పేర్కొన్నారు. పౌరసత్వంపై సందేహాల కారణంగా ఒక వ్యక్తి పేరును ఓటర్ల జాబితా నుండి తొలగించినపుడు ఆ వ్యక్తి పౌరసత్వ హోదాను నిర్ధారించాలని కోరుతూ కేంద్రానికి దరఖాస్తు చేయాల్సిన బాధ్యత ఈసీఐపై ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.దీనికి సీనియర్ న్యాయ వాది స్పందిస్తూ ఓటర్ల జాబితా నుండి పేర్లు తొలగించబడిన వారికి సర్ ప్రక్రి య తర్వాత ప్రభుత్వం ఇతర ప్రయోజనా లను కూడా నిరాకరిస్తుందని ఎవరూ ఊహించలేదని చెప్పారు. ఆ విషయం న్యాయమూర్తుల దృష్టికి వచ్చిందని తాను భావించడం లేదని, ఎందుకంటే అలా జరిగి ఉంటే ఈ అంశంపై విచారణ జరుగుతున్నంత కాలం పౌరులకు లభించే ఇతర పౌర హక్కులకు భంగం కలిగించ వద్దని ఒక వాక్యాన్ని తీర్పులో జోడించి ఉండేవారని ఆయన పేర్కొన్నారు. దీనిపై జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ మా తీర్పు స్పష్టం



గా ఉంది. ఆర్టికల్ 9,10,11,12 పరిధి లో పౌరసత్వ హోదా విషయంలో ఈసీఐ ఒక రాజ్యాంగ బద్ధమైన అధికారం కలిగిన సంస్థ కాదు. ఓటర్ల జాబితాలపై ఈసీఐకి నియంత్రణ ఉంటుంది. ఒక వ్యక్తిని అందులో చేర్చ కూడదని అది నిర్ణయించవచ్చు. అయితే అలా చేయడం వల్ల ఆ వ్యక్తి పౌరసత్వ హోదాను కోల్పో రు. అందుకే, దీనికి సంబంధించి తగిన బాధ్యతను మేము నిర్దేశించాము అని స్పష్టం చేశారు.

## భారత్‌లో త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ

### తొలి దశలో రూ.10, 20 నోట్లు ప్రవేశపెట్టనున్న ఆర్‌బీఐ

**న్యూఢిల్లీ, జూలై 17 :** ప్లాస్టిక్ కరెన్సీని భా రత్‌లో ప్రవేశపెట్టేందుకు ఆర్‌బీఐ సన్నాహాలు చేస్తున్నది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా రూ. 20, రూ. 10 లాంటి తక్కువ విలువ కలిగిన నోట్లను తొలి దశ లో ప్రవేశపెడుతుంది. వీటిని ప్రయోగా త్మకంగా పరిశీలించి, అది పూర్తిగా విజ యవంతమైతే తర్వాత పెద్ద నోట్లు విడు దలపై నిర్ణయం తీసుకుంటుంది. 2027 నుంచి పూర్తి స్థాయిలో ఈ పాలిమర్ నోట్లను ప్రవేశపెట్టాలని ఆర్‌బీఐ యోచి స్తున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఈ కొత్త పాలిమర్ నోట్లతో పాటు పేపర్‌తో తయారు చేసిన కరెన్సీ నోట్లు కూడా అం దుబాటులో ఉంటా యి. పాత నోట్ల స్థా నాన్ని కొత్త నోట్లు భర్తీ చేయవని, రెండూ ఉనికిలో ఉంటాయని ఆర్‌బీఐ ఉన్నతాధి కారి ఒకరు తెలిపారు. ప్రస్తుతం కాగి తంతో తయారవుతున్న సంప్రదాయ



కరెన్సీ నోట్ల కన్నా ఈ పాలిమర్ నోట్లు పటిష్టంగా ఉంటాయి.




# భద్రాచలం నియోజకవర్గంలో పేదలకు సాగు భూములు, ఇండ్ల స్థలాలు పంచింది సిపిఎం

**చర్లలో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు**

**చర్ల : వాస్తవం**

భద్రాచలం నియోజకవర్గంలో ఆదివాసులు, నిరుపేదలందరికీ సాగు భూములు, ఇండ్ల స్థలాలు పంచిన చరిత్ర సిపిఎం పార్టీదే నని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.భూమిపై హక్కుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర కూడా సిపిఎం పార్టీకే ఉందని తెలిపారు. చర్ల మండలం విజయకాలనీలో శుక్రవారం సిపిఎం మండల స్థాయి "రాజకీయ శిక్షణా తరగతులు" నిర్వహించారు. తరగతుల ప్రారంభ సూచికగా సిపిఎం సీనియర్ నాయకులు కుసుమంచి వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు."సిపిఎం పార్టీ విశిష్టత" అనే పాఠాన్ని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, "పార్టీ నిర్మాణం" అనే పాఠాన్ని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ బోధించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన ఘనత సిపిఎం పార్టీదని, నాటి నుంచి నేటి వరకు దోపిడీకి వ్యతిరేకంగా బూర్జువా, భూస్వాములు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పేదలను ఐక్యం చేసి వర్గ పోరాటాలు చేసిన చరిత్ర సిపిఎందేనని పేర్కొన్నారు.విప్లవ సాధనే లక్ష్యంగా వర్గ పోరాటాలు పెద్ద ఎత్తున చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలు ఖండన కేంద్రంలోని



బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని రేపాకుల శ్రీనివాస్ విమర్శించారు. ఈ విధానాల వల్ల దోపిడీ దారుల సంపద పెరిగి, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని అన్నారు.దేశంలో నిరుద్యోగం,అసమానతలు, దరిద్రం విపరీతంగా పెరిగాయని ఆరోపించారు.నూతన కార్మిక చట్టాలతో కార్మికుల శ్రమను దోపిడీ చేస్తోందని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి వ్యవసాయ కార్మికులకు అన్యాయం చేసిందని మండిపడ్డారు. కార్మిక, కర్షక ఐక్యతతో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి మచ్చ రామారావు, సీనియర్ నాయకులు ఊకే రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు పొడుపుగంటి సమ్మక్క, బందెల చంటి, బి.నవీన్, దొడ్డి హరినాగవర్మ, వరదల వరలక్ష్మి, షారోని, శ్యామల చంద్రం, వెంకటేశ్వర్లు, సూరిబాబు, స్పందన, ఆదిలక్ష్మి, నల్లగట్ల నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 1వ తేదీన కాంట్రాక్ట్ కార్మికులకు బిల్లులు చెల్లించాలి

**వాస్తవం :మోత్కూర్**

ప్రతి నెల 1వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని నిర్ణయం తీసుకున్న విధంగా హమాలి కార్మికులకు కూడా ప్రతి నెల 1వ తేదీన బిల్లులు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్ రాజ్ డిమాండ్ చేశారు.మోత్కూరులో జిల్లా సివిల్ సప్లై యాదాద్రి భువనగిరి హమాలీ కార్మికుల 3వ మహాసభ మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కెఆర్ భవన్ లో ఘనంగా జరిగింది. ముందుగా పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కేఆర్ భ వన్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు మహాసభ సంద ర్భంగా ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్ ఆవిష్కరించిన మాహాసభ ప్రారంభించి మాట్లాడుతూ హమాలీ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్నప్పటికీ, వారికి ప్రత్యేక సంక్షేమ బోర్డు లే కపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సివిల్ సప్లై హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, అందులో కార్మికులను నమోదు చేసి పెన్షన్, ప్రమాద బీమా, ఆరోగ్య సేవలు, పిల్లల విద్యా సహా యం, ప్రసూతి ప్రయోజనాలు, గృహ సహాయం, మరణా నంతర ఆర్థిక సాయం వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనాల చట్టాన్ని కచ్చితంగా అమలు




చేయాలని, ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యా లు కల్పించాలని, పని భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.మాసభకు పల్లె శ్రీనివాస్ జంగ నరసయ్య అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడే చంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్,సహాయ కార్యదర్శి కూరేళ్ల మచ్చగిరి, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, గీతా పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, నాయకులు పురుగుల రవి పాపగల్ల శంకరయ్య గౌరవంతల శ్రీనివాస్ పిన్నం జగన్ ముదిగొండ బసవయ్య గొరిగే శంకరయ్య స్వామి చొప్పరి సత్తయ్య పురుగుల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘ బాధ్యతల స్వీకరణ

**వాస్తవం: మోత్కూరు**

మోత్కూర్ చేనేత సహకార సంఘానికి జరిగిన ఎన్నికల్లో గెలిచిన వంగరి రాములు కార్యవర్గానికి శుక్రవారం రోజున స్థానిక చేనేత సహకార సంఘం భవనంలో హ్యాండ్లూమ్ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీనివాసరావు సమక్షంలో అధ్యక్షులు వంగరి రాములు, కార్యవర్గం బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మహేశ్వరం మధుసూదన్,ఉపాధ్యక్షురాలు మంచే పద్మ, డైరెక్టర్లు ఏలూరి మత్స్యగిరి,పోచం కన్నయ్య, పెండెం రాజారం, జోగు మచ్చేందర్, జల్లి రవీందర్, ఎలగందుల సుజాత,చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జల్లి రాములు, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గంగుల రాములు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు ప్రసాద్,స్ఫూర్తి చైర్మన్ మంచే గోవర్ధన్,మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వ




ర్లు,నల్ల యాదగిరి, పట్టణ కార్యదర్శి జిల్లా రవీందర్, జల్లి సోమయ్య,రేగోటి యాదగిరి రహీంఖాన్ పేట అధ్యక్ష కార్యవర్గం మరియు చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నర్సయ్య, దోర్న గోపయ్య,రఘు తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

**40 ఏళ్ల గుంపెనగూడెం ప్రజల కలను సాకారం**

# చేసిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

**రూ.4 లక్షలతో విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణ**



**చర్ల, వాస్తవం**

చర్ల మండలం గుంపెనగూడెం గ్రామంలో దశాబ్దాలుగా వేధిస్తున్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. సుమారు 40 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణ పనులు భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ప్రత్యేక చొరవతో పూర్తయ్యాయి.చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో సుమారు రూ.4 లక్షల వ్యయంతో గ్రామంలో విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు మరియు ఇతర అవసరమైన మౌలిక సదుపాయాలను ఆధునీకరించారు. దీంతో గ్రామ ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలుమాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి,లంక రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**చర్ల కేజీబీవీ పాఠశాలను సందర్శించిన**

# ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

**విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశం**



**చర్ల, వాస్తవం**

చర్ల మండల పర్యటనలో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ ) భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ పెల్లాం వెంకట్రావు సందర్శించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత తదితర సౌకర్యాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం సమీక్ష నిర్వహించారువిద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే, వారి విద్యాభ్యాసం, సమస్యలు, అవసరాల గురించి తెలుసుకున్నారు. మరింత శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థినులకు సూచించారు.పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని డా. తెల్లం వెంకట్రావు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజనం మరియు అన్ని ప్రాథమిక సౌకర్యాలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చర్ల మండల అధ్యక్షులు విజయ్ నాయుడు,సీనియర్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, లంక రాజు,సీతాపతి రాజు,సంబంధిత అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# బడి బస్సులో పిల్లలు భద్రమేనా?

### ప్రయివేటు పాఠశాలలపై మండల విద్యాధికారి పట్టింపేది?

**వాస్తవం : చిగురుమామిడి**

మండలంలోని ప్రయివేటు పాఠశాలలపై మండల విద్యాధి కారి దృష్టి సారించడంలేదని స్పష్టంగా కనిపిస్తుంది. కరీంన గర్ జిల్లా చిగురు మామిడి మండలం బొమ్మనపల్లిలోని విస్డం ప్రయివేట్ పాఠశాలకు చెందిన దాదాపు నాలుగు స్కూలు బస్సులు 2026-27 విద్యా సం వత్సరం ప్రారంభం అయిన నుండి ప్రతీ రోజు బొమ్మనపల్లి, ఉల్లం పల్లి,రేకొండ, సుందర గిరి, గాగిరెడ్డిపల్లె,కొండాపూర్,నవాబుపేటతో పాటు చుట్టు పక్కల గ్రామాల పిల్లలను పాఠశాలకు తీసుకురావడానికి పాఠశాల యాజమాన్యం బస్సులను నడిపిస్తుంది.కాగా పాఠ శాలకు చెందిన ఏపి 15టిజి3157 నంబరు గల బస్సులో ప్రతి రోజు బొమ్మ నపల్లి,స సుందరగిరి,గాగిరెడ్డిపల్లె గ్రామాల నుండి పిల్లలను తీసుకెళ్తూ తీసుకొస్తున్నారు.బస్సులో దాదాపు 40-45 మంది పిల్లలను తీసుకెళ్లా లి.కానీ పరిమితికి మించి తీసుకెళ్తూ పిల్లలు ప్రాణాలతో పాఠశాల యాజమాన్యం సాహ సం చేస్తుంది.కాగా ఆ బస్సు వెనుక భాగంలో ఉన్న పెద్ద అ ద్దం తీసివేయబడి ఉంది పిల్లల భద్రత కోసం ప్రమాదా లు చోటుచేసుకోకుండా ఇనుప జాలీలు ఏర్పాటు చేయాలి కానీ ఇదేది



పట్టించుకోకుండా పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా ప్రతీ రోజు బ స్సును వివిధ గ్రామాలకు నడిపిస్తున్నారు. దీం తో పాటు విస్డం ప్రయి వేట్ పాఠశాల యాజమాన్యంతో పాటు మండలంలోని ఆయా గ్రామా ల్లో ఉన్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక స్కూల్ ఫీజు లు వసూలు చేస్తున్నా యని మండల ప్రజలు వాపోతుండగా మండల విద్యాధికారి కనీస పర్యవేక్షణ కూడా చేయడం లేదని ప్రమాదాల అం చున పాఠశాల బస్సులు నడిపిస్తున్నా వాటిపై చర్యలు తీసుకోవడం లేదని,ప్రమాదాలు జరగకముందే ఇలాంటి చర్యలను అధికా రులు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రామగుండంలో 100 పడకల

# ఈ ఎస్ ఐ ఆస్పత్రి స్థల సేకరణ చేసి నిర్మాణం చేపట్టాలి

### డిపిఆర్ , 2028 లోపు నిర్మాణం చేయకుంటే 150 కోట్ల నిధులు వెనక్కి పోతాయని హెచ్చరించిన మద్దెల దినేష్

**వాస్తవం : గోదావరిఖని**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో 100 పడకల ఈ ఎస్ ఐ ఆస్పత్రి నిర్మాణం కోసం 2018లోనే కేంద్ర ప్ర భుత్వం సుమారు రూ.150 కోట్లు మంజూరు చేసిందని అ యినప్పటికీ 8 సంవత్సరాలు గడిచినా స్థల సేకరణ నిర్మాణం లో పూర్తిగా నిర్లక్ష్యం జరుగుతోందని స్వచ్ఛంద సంఘాల ఐ క్య వేదిక ఆరోపించింది శుక్రవారం రోజున వేదిక ఆధ్వర్యం లో ప్రధాన చౌరస్తాలో సంతకాల సేకరణ నిరసన కార్యక్రమ ం నిర్వహించారు ఈ సందర్భంగా స్వచ్ఛంద సంఘాల నాయ కులు మద్దెల దినేష్, అయిత శివకుమార్ గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్ల క్ష్యం వల్ల ఆస్పత్రి స్థల సేకరణ మరియు నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎస్ ఐ ఆస్పత్రి నిర్మాణం కాకపోవడంతో అసంఘటిత రంగంతో పాటు లక్షలాది కార్మికులకు వైద్య సేవలు దూరమ వుతున్నాయనివారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారురామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు ఇప్పటికీ పూర్తిస్థాయి ఈ ఎస్ ఐ ఆస్పత్రి అందుబాటులోకి రాకపోవ డం ప్రభుత్వాల అధికార యంత్రాంగ నిర్లక్ష్యానికి నిదర్శనమ న్నారుకేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించినా జిల్లా స్థాయి లో స్థల సేకరణలో జాప్యం కారణంగా వేలాది మంది కార్మి



కులు నేటికీ నాణ్యమైన వైద్య సేవలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు 2028 జనవరి 31 లోపు డిపిఆర్ తయారు చేసి నిర్మాణం ప్రారంభించకుంటే నిధులు వెనక్కి పోయే ప్ర మాదం ఉందని హెచ్చరించారురామగుండంలో 100 పడకల ఈ.ఎస్.ఐ ఆస్పత్రి నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించేలా చ ర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ ఎస్ ఐ ఆస్పత్రి నిర్మాణం చేసేంత వరకు పోరాటాలు నిరంతరం కొనసాగు తాయని పాలకులను అధికారులను హెచ్చరించారు ఈ ఎస్ ఐ హైద్రాబాద్ రీజినల్ కార్యాలయ కమిషనర్ వెంటనే స్పందించి ఈ.ఎస్.ఐ నిర్మాణం చేపట్టాలని మద్దెల దినేష్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్, నగర కౌన్సిల్ సభ్య లు వై లెనిన్ కాంట్రాక్టు కార్మిక సంఘం నేత ఎం ఏ గౌస్ కంకటి రవి గౌడ్ లంక సురేష్, ఇందారపు సునీత గాధం సరితలక్ష్మి, కొండు రమాదేవి కంపెల సుశీల జనగామ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**వాస్తవం : ఆందోల్**

ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలో గల ఇందిరానగర్ ము దిరాజ్ పెద్దలు దాకూరి కిష్టయ్య ముదిరాజ్ గురువారం సా యంత్రం అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు.ఈ విషయం తె లుసుకున్న ముదిరాజ్ సంఘం జోగిపేట పట్టణ అధ్యక్షులు, 13వ వార్డు కౌన్సిలర్ పట్లూరి శివ శేఖర్,మరియు రెండవ వార్డు కౌన్సిలర్, కోషికే రాజశేఖర్ లుమృతి చెందిన దాకూరి కిష్టయ్య ముదిరాజ్ వారి కుటుంబ సభ్యులకు 5000/-ఐదు వేలరూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు పట్లూరి శివశేఖర్,ఇట్టి రూపా యలను టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చాపల వెంకటే శం,మాసానిపల్లి నారాయణ చేతుల మీద వారి కుటుంబ సభ్యులకు ఈ ఆర్థిక సహాయం అంద చేశారు. రాజశేఖర్ స్వయంగా వచ్చి ఆర్థిక సహాయం చేశారు. అలాగే అంత్య క్రియలో పాల్గొన్నారు. మృతి చెందిన దాకూరి కిష్టయ్య ము దిరాజ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచా రు, ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించ చాలని వారిరువురు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుటుంబ సభ్యులు,మాసానిపల్లి నారాయణ ముది రాజ్, దాకూరి రాజేష్, దాకూరి శ్రీనివాస్ ముదిరాజ్ తదిత రులు పాల్గొన్నారు.

# తాలిపేరు ప్రాజెక్టు గేట్లు ఎత్తిన ఎమ్మెల్యే

**డా. తెల్లం వెంకట్రావు**

**చర్ల, దుమ్ముగూడెం రైతులకు సాగునీటి విడుదల**



**చర్ల : వాస్తవం**

భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు గేట్లను స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు శు క్రవారం ప్రారంభించి ఎత్తారు.ప్రాజెక్టులో నీటి లభ్యత, సా గునీటి అవసరాలు మరియు పరిసర ప్రాంత రైతుల ప్రయో జనాలను దృష్టిలో ఉంచుకొని దిగువ ప్రాంతాలకు నీటిని వి డుదల చేశారు.ఈ సందర్భంగా డా.తెల్లం వెంకట్రావు మా ట్లాడుతూ చర్ల, దుమ్ముగూడెం మండలాల రైతులకు సాగునీ రు సకాలంలో అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుం టోందని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్ర భుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, రై తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేర్యాల కేజీబీవీలో 2.30 కోట్లతో నిర్మించిన అదనపు గదుల ప్రారంభం

### ఎంపీ,ఎమ్మెల్యే కలెక్టర్ లకు విద్యార్థినుల ఘన స్వాగతం

**వాస్తవం : మద్దూరు**

చేర్యాల పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయంలో 2 కోట్ల 30 లక్షల అంచనా వ్యయంతో నూతనం గా నిర్మించిన అదనపు తరగతి గదులను శుక్రవారం ప్రజాప్ర తినిధులు,అధికారులు ప్రారంభించారు.భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ కె.హైమావతి ము ఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఈ నూతన తరగతి గదులను ప్రారంభించారు.పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసు కున్న నేతలు ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ముఖ్య అతిథులకు విద్యాలయం తరపున విద్యార్థినులు,ఉపాధ్యాయ బృందం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.నూతన గదులను ప్రారంభించిన అనంతరం ఎంపీ,ఎమ్మెల్యే, కలెక్టర్ క్లాస్‌రూమ్‌లలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచీలపై కూర్చు న్నారు.అక్కడి వసతులు,ఫర్నిచర్ చాలా అద్భుతంగా ఉన్నాయ ని అభినందించారు.ఈ సందర్భంగా వారు తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ కాసేపు సరదాగా గడి పారు.నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థినులకు ఉన్నతమైన విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ప్రభు త్వం ఇలాంటి వసతులను కల్పిస్తోందని అన్నారు.విద్యార్థి నులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన, విలువల తో కూడిన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచిం చారు.విద్యార్థినులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, మున్సి పల్ ఛైర్పర్సన్ అరుణ స్థానిక కౌన్సిలర్లు,విద్యాశాఖ ఉన్నతాధి కారులు,పాఠశాల ప్రత్యేక అధికారి సిబ్బంది మరియు విద్యా ర్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఫుడ్ పాయిజన్ బాధితులను పరామర్శించిన జిల్లా వైద్యాధికారి

వాస్తవం: సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని ఓ హోటల్‌లో ఆహారం తీసుకున్న అనంతరం అస్వస్థతకు గురై జిల్లా ప్రధాన వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ శుక్రవారం పరామర్శించారు.ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగికి అవసరమైన వైద్య సేవలు, మందులు, ద్రవ చికిత్స, ఇతర వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంజెలా అల్ఫ్రెడ్ మాట్లాడుతూ...ప్రజలు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, అనుమానాస్పద పరిస్థితుల్లో విక్రయించే ఆహార పదార్థాలను తినరాదని సూచించారు. ఆహారం తీసుకున్న తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు,సంబంధిత విభాగాల అధికారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఆగస్టు 9న కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ

**చర్ల ఆదివాసీ జేఏసీ కరపత్రాన్ని సీఐకి అందజేత**



చర్ల : వాస్తవం

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం – ఆగస్టు 9 సందర్భంగా చర్ల మండలంలో నిర్వహించనున్న కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ కరపత్రాన్ని చర్ల ఆదివాసీ జేఏసీ నాయకులు శుక్రవారం చర్ల మండల సీఐ అలెం. రాజు వర్మకి అందజేసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు."జల్ – జంగల్ –జమీన్ మా హక్కు" "కొమరం భీమ్ అమర్ రహే"అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ చైర్మన్ వాసం.ముసలయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరప.శ్రీనివాస్ రావు,సోయం. రాజారావు మాజీ జడ్పీటీసీ చర్ల,ఇరప.రాజు దొర,తాటి. రామకృష్ణ, పూనెం.వరప్రసాద్,ఇరప.అపర్ణ,తాటి. భూపతి దొర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ బృందం సమీక్ష సమావేశం

వాస్తవం : గోదావరిఖని

శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అలాగే సభ్యులు కొంకటి లక్ష్మీ నారాయణ మరియు మిగతాసభ్యులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌తోకలెక్టరేట్లోఉదయం 10.30 గంటలకు సమీక్ష సమావేశంలో పాల్గొంటారు.ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు ఎస్సీ ఎస్టీ కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలు మరియు ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన భూ బాధితులు వారికి జరిగిన అన్యాయాలు పరిశీలన అలాగే బ్యాక్ లాగ్ పోస్టులకు సంబంధించి తదితర అంశాలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష మరియు సంబంధిత ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అధ్యకుడు యాసర్ల రాజకుమార్ (తి మోతి) మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు బాధితులు రాష్ట్ర ఎస్సీ కమిషన్ ద్వారా వారి సమస్యలు పరిష్కరించుకోగలరని తెలియజేశారు.





### ఎస్ఐఆర్. ఓటర్ సర్వే ప్రక్రియను

## 100శాతం పూర్తి చేయాలి

**మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీ**



వాస్తవం : గోదావరిఖని

38వ డివిజన్ లో పోలింగ్ బూత్ నంబర్ 131,132 లలో గౌరవ అదనపు కలెక్టర్ రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ మరియు రామగుండం తాసిల్దార్ 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము ఈరోజు డివిజన్‌లో పర్యటించి ఓటర్ సర్వే ప్రక్రియనీ 100శాతం పూర్తిచేయాలని డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఎమినరేషన్ పత్రాలను ప్రతి ఓటరు కి అందించాలని తెలిపారు సూపర్వైజర్ వనిత వార్డ్ ఆఫీసర్ సాయి దీూలు పాల్గొన్నారు.ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు బిఈ సందర్భంగా 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము మాట్లాడుతూ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా గత 20 రోజులుగా ఓటరు ధృవీకరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు ప్రభుత్వం నియమించిన దీూలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ ఎన్యూమరేషన్ ఫారాలను నింపించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీవాసులు దాసరి దుర్గ రాజ్ కారం శ్యాం కుమార్ కందం శేఖర్ తేజ గొల్ల రాజయ్య పాల్గొన్నారు.

## కార్గిల్ లేక్ సుందరీకరణ పనులు గడువులోగా పూర్తి చేయాలి

**అమృత్ 2.0 కింద రూ. 1 కోటి 32 లక్షలతో పనులు**

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పనులకు శంకుస్థాపన**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే**

వాస్తవం : సిరిసిల్ల

అమృత్ 2.0 కింద సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ లేక్ బండ్ సుందరీకరణ పనులు గడువులోగా పూర్తి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశించారు.అమృత్ 2.0 స్కీం కింద రూ.కోటి 32 లక్షలతో సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ లేక్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. లేక్ పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించారు.కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్ లకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ..కార్గిల్ లేక్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులను కాంట్రాక్టర్ నిర్ణిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.లేక్ లోకి మురుగునీరు రాకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. లేక్ సుందరీకరణతో సిరిసిల్ల పట్టణంతోపాటు జిల్లా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పనకబండ గ్రామంలో సీసీ కెమెరాలు కెమెరాలు ఏర్పాటు

వాస్తవం : మోత్కూర్

పనకబండ గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించడం జరిగింది.ఈ మధ్య కాలంలో దొంగతానలు జరుతుండడం చూసి గ్రామ సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ కుమార్ పనకబండ గ్రామంలో ఉన్నటువంటి శాలిమార్ హెచరీన్(శాలిమార్ ఫౌండేషన్) వారిని సంప్రదించి. సీసీ కెమెరాలు కావాలి అని లెటర్ ద్వారా తెలియజేయడం జరిగింది. వారు వెంటనే స్పందించి 8కెమెరాలు ఇప్పించి ఫిట్టింగ్ చేపియడం జరిగింది.వాటిని ఓపెన్ చేయడానికి మండలంలోని పోలీస్ డిపార్ట్మెంట్ వారిని ఆహ్వానించడం జరిగింది మా యొక్క ఆహ్వానాన్ని మన్నించి రావటం జరిగింది అలాగే కార్యక్రమంలో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఫిట్టింగ్ యొక్క ప్రాముఖ్యతను వాటి వొళ్ళ జరిగే లాభాలు గురించి తెలియజేసి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలనీ సర్పంచ్ ని శాలువా తో సన్మానం చేశారు ఇట్టి కార్యక్రమం లో పోలీస్ డిపార్ట్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ కుమార్ ఉపసర్పంచ్ రాధారావు మల్లేశం మరియు వార్డు సభ్యులు బోటిక ధనంజయ కార్యదర్శి అలివేలు గ్రామస్తులు బత్తిని మహేష్ నల్ల పోగుల వెంకన్న వడ్డేపల్లి పరశు రాములు పొన్నెబోయిన నరసయ్య కారిపోతుల చంద్రయ్య వల్లందాస్ భాష ఎండి అక్బర్ పంగ ఏక సామి ఒర్సువెంకటేష్ బుష్పాక సైదులు నల్ల లింగయ్య గట్టు స్వామి రాంపాక నరసయ్య మహేశ్వరం నికిత బత్తిని మల్లేష్ ఒర్సు నరసింహ జేసిబి పైళ్ల మచ్చగిరి ముక్కామల నరసింహ ముక్కామల రాజమల్లు సిబ్బంది యాదగిరి ఎల్లయ్య పాల్గొన్నారు.



# పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలి

**అంగన్ వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రగుడు అంగన్ వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ తనిఖీ**

**వాస్తవం : సిరిసిల్ల**

అంగన్ వాడీ కేంద్రాల పరిధిలోని పిల్లలు,గర్భిణులు, బాలింతలకు పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులోని అంగన్ వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రంలోని కోడిగుడ్లు,బాలామృతం,పిల్లల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు.రోజు ఎందరు పిల్లలు వస్తున్నారువారికి ఆట పాటల ద్వారా బోధన పై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..అంగన్ వాడీ కేంద్రాల సేవలను గర్భిణులు,బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోడిగుడ్లు,పోషకాహారం తీసుకోవాలని తెలిపారు.పిల్లలు ప్రతి రోజు కేంద్రానికి వచ్చేలా చూడాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆటపాటల ద్వారా పిల్లలకు సులభంగా బోధన చేయాలని పేర్కొన్నారు.





## కోటపల్లి మండల్ అర్జున్ గుట్ట పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**అఖిలభారత రైతు కూలీ సంఘం**

**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**



అఖిల భారత రైతు కూలీ సంఘం లాల్ కుమార్ మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోడు భూముల రైతులకు రైతందానికి హక్కు పత్రాలు ఇవ్వాలని పోడు రహితంగానికి ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం నిలిపివేయాలని అఖిల భారత రైతుకుల సంఘం ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో పర్యటన చేయడం జరిగింది ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీల వర్షం కురిపిస్తూ తన మ్యానిఫెస్టోలో పోడు రైతాంగానికికూడా హక్కు పత్రాలు ఇస్తారని ప్రకటన చేసింది కానీ ఇప్పుడు ప్రభుత్వం పోడు రైతాంగానికి బయటికి వెళ్లగొట్టి ఇబ్బంది పెడుతున్న పరిస్థితి కనబడుతోంది ఎందుకంటే మూడు నాలుగు తరాల నుంచి పోడు వ్యవసాయం నమ్ముకొని పోడుని జీవనాధారంగా కొనసాగిస్తున్న పూడు రైతులకు ఈరోజు ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు గతం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతోనే రైతాంగానికి ఇబ్బంది పెడతా ఉంటే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కలు నాటాలని లక్ష్యంతోని ఫారెస్ట్ అధికారులకు ఒక గైడెన్స్ ఇచ్చి పోడు రైతుల్ని బయటకు వెళ్ళగొట్టడానికి సర్వ ప్రయత్నాలు చేస్తా ఉంది కొంతమంది దగ్గర పోడు హక్కు పత్రాలు ఉన్న పోడు పాసు పట్టబుక్కులున్న లెక్కచేయకుండా ఈరోజు ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా వాళ్ళని ఫారెస్ట్ దౌర్జన్యంగా వాళ్ళని వాళ్ళ భూములను దున్ననియ్యకుండా. పరిస్థితి కనబడుతోంది ప్రభుత్వం ఇప్పటికైనా రైతంగం పట్ల ఆలోచించాలని ఎందుకు అంటున్నమంటే నిన్న కాక మొన్న సామనపల్లిలో ఒక రైతుకు జీవనం కొనసాగించడానికి భూమి లేదు దీన్నే నమ్ముకుని బతుకుతున్నానుఅని రైతు మోరు పెట్టుకుంటే రైతును పట్టించుకోకుంటే రైతును ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నం చేసిన సందర్భాలు ఉన్నాయి ఇట్లా ప్రతి ప్రాంతంలో కూడా అటు బుయ్యారం వేమనపల్లి సామనపల్లి అర్జున్ గుట్ట అన్నరం తర్వాత ఈ అనేక ప్రాంతాలలో నిన్నెల మండలం భీమిని కన్నెపల్లి అనేక ప్రాంతాలలో ఈరోజు పోడు.కోట్టుకున్నా రైతన్న ఇబ్బంది పడుతున్న పరిస్థితి కనబడుతోంది భూమిని నమ్ముకుని జీవిస్తున్న రైతంగం పైన ప్రభుత్వ దౌర్జన్యం ఆపాలని ఫారెస్ట్ అధికారులు దున్నకొండ ఆపాలని చూస్తున్నారు.పోడు భూమి కొట్టుకున్న రైతాంగానికి పోడు భూములు దున్నుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వం ఆ దిశగాఆలోచించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం లేనియెడల కచ్చితంగా పోడు భూములు.కోట్టుకున్న రైతన్న ఏకం చేస్తూ ఉద్యమాన్ని కొనసాగిస్తాం రైతు పోడు కొట్టుకున్న రైతుల ఆగ్రఆవేశాలతో ప్రభుత్వం చదివి చూడవలసిన అవసరం ఉంది కాబట్టి ప్రభుత్వ ఇప్పటికే ఆలోచించి రైతు పోడు కొట్టుకున్న రైతులందరికీ అక్కు పాత్రలు ఇస్తూ వాళ్ళ భూములు దున్నుకునే విధంగా వాళ్లకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరిస్తా ఉన్నాం. పాల్గొన్నవారు అర్జునుగుట్ట రైతులు మంచిర్యాల జిల్లా నాయకులు తిరుపతి, రమేష్ మాసాని, కురిసింగ సమ్మయ్య, జినుక పోశం, గొండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడలో ఇంటింటికి పండ్ల మొక్కల పంపిణీ

**సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్**

**చేతుల మీదుగా కార్యక్రమానికి శ్రీకారం**



**వాస్తవం : కాటారం**

కాటారం మండలం ధన్వాడ గ్రామపంచాయతీలో వన మహోత్సవం సందర్భంగా ఇంటింటికి పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్ కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామస్తులకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ-పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఇంటికి అందించిన మొక్కలను తప్పనిసరిగా నాటి సంరక్షించాలని సూచించారు.గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తొగరి రాజేందర్, వార్డు సభ్యులు జంగిలి రజిత,కొండ్ర శివ,చీటూరి పద్మ, ముత్యాల రాజక్క,ఆకుదారి రాజేశ్వరి,తులిసెగారి రమేష్, బొలిశెట్టి తిరుపతి,ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య,పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి,గ్రామ మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## అనువాద కథల

## సంపుటి 'సాగు'ఆవిష్కరణ



**వాస్తవం : చందుర్తి**

సాహిత్యాభిమానులకు సుపరిచితుడైన చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ సైనికుడు, ప్రముఖ కవి,రచయిత,బహుభాషావేత్త,"మై గిఫ్ట్" స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు,డాక్టర్ పెరుక రాజు రచించిన 13వ సాహితీ సంకలనం "సాగు" సంపుటి తెలంగాణ ప్రభుత్వ సైనిక్ వెల్ఫేర్ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్ఆర్ బాలు శుక్రవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయ చాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రిగేడియర్ ఎన్ఆర్ బాలు మాట్లాడుతూ..ఒకే భాషలో కాకుండా పలు భారతీయ భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం సాధారణ విషయం కాదని అన్నారు.దేశ రక్షణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, మరోవైపు సాహిత్య సృజనలోను విశేష కృషి చేయడం డాక్టర్ పెరుక రాజు విశిష్టతకు నిదర్శనమని కొనియాడారు.సైన్యంలో కొనసాగడం గన్నుతో పెట్టిన విద్య, సాహితీ సాగు చేయడం పెన్నుతో పెట్టిన విద్య.ఈ రెండు డాక్టర్ రాజుకు వెన్నతో పెట్టిన విద్యలు అని ప్రశంసించారు. సమాజానికి మార్గదర్శకంగా నిలిచే ఇటువంటి విలువైన రచనలు మరెన్నో అందించాలని ఆకాంక్షించారు.

# మహిళా సాధికారతే లక్ష్యం

**చేర్యాలలో రూ.70లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం**

**హాజరైన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,కలెక్టర్ హైమావతి**

**వాస్తవం : మద్దూరు**

చేర్యాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో సుమారు 70 ల క్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ మ హిళా సంఘ భవనాలను, గ్రామ పంచాయతీ భవనాన్ని శుక్రవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కు మార్ రెడ్డి,జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ కె.హైమావతి కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెల కొంది.మహిళా సాధికారతకే తొలి ప్రాధాన్యం గ్రామీణ మహి ళల సాధికారత,స్వయం సహాయక సంఘాల బలోపేతం కో సం ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని ఎంపీ, ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందులోభాగంగా మండలంలోని పలు గ్రామాల్లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సంఘ భవనాలను వారు ప్రారంభించారు.?శభాష్ గూడెం రూ.10 లక్షలతో నిర్మించిన గ్రామ మహిళా సంఘ భవనం, నాగపురి రూ.10 లక్షలతో నిర్మించిన గ్రామ మహిళా సంఘ భవనం,రాంపూర్ రూ.10లక్షలతో నిర్మించిన గ్రామ మహిళా సంఘ భవనం,పెద్దరాజు పేట రూ.10 లక్షలతో నిర్మించిన గ్రామ మహిళా సంఘ భవనం,చుంచనకోట రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రెండు గ్రామ మహిళా సంఘ భవనాలు,గుర్జుకుంట గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్య యంతో అత్యంత ఆధునికంగా నిర్మించిన నూతన గ్రామపం చాయతీ భవనాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మె ల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కలెక్టర్ కె.హైమావతి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. గ్రామాల సర్వాంగీణ అభివృ ద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారులు, ప్రజాప్రతిని ధులు సమన్వయంతో పనిచేసి,చేర్యాల మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీసుకెళ్లాలి అని అన్నారు.??ఈ నియోజకవర్గ స్థాయి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, ఆర్డీఓ సదానందం, అడిషనల్ డీఆర్డీఏ సుధీర్ బాబు, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.వీరితో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పాలకవర్గ సభ్యులు,మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ప్లాస్టిక్ వద్దు-పర్యావరణ పరిరక్షణ ముద్దు

**గ్రామాలను మహిళలు**

**ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి**

**వాస్తవం : చిగురుమామిడి**

గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని మండల మహిళా సమాఖ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ వార్షికోత్సవాన్ని శుక్రవారం చిగురుమామిడి ఉదయలక్ష్మీ సహకార మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి చిగురుమామిడి గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్,హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు అనేక అనారోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని,అందుకే మహిళలు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలన్నారు. శుభకార్యాలు,



వివాహాలు,ఇతర వేడుకల్లో ప్లాస్టిక్ వస్తువులు,ప్లాస్టిక్ పాత్రలకు బదులుగా స్టీల్ బ్యాంక్ పాత్రలు వాడాలన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా అందుబాటులో ఉన్న స్టీల్ పాత్రలను వినియోగించాలని కోరారు. టిఫిన్ సెంటర్లు,హోటళ్లలో ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో స్టీల్ గ్లాసులను మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు."ప్లాస్టిక్ వద్దు-- పర్యావరణమే ముద్దు""ప్లాస్టిక్ వద్దు -- స్టీల్ వస్తువులే ముద్దు" అనే నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మిరాజు యాదవ్,డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్,కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్,మండల సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి,బాలకృష్ణ చారి,టి-సెర్ప్ ఏపీఎం మండల రజిత,మండల సమాఖ్య అధ్యక్షురాలు గందె రజిత,కార్యదర్శి కోనేటి స్వప్న,సీసీలు,గ్రామ వీఓఏలు,స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

# విద్యార్థులకు భరోసా

**ఉపకార వేతనాల అందజేత**



**వాస్తవం : చందుర్తి**

వేములవాడకు చెందిన 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరం పదవ తరగతి పూర్తి చేసి ట్రిబుల్ ఐటీ బాసర, ట్రిబుల్ ఐటీ మహబూబ్ నగర్ లలో సీటు సాధించిన విద్యార్థులు పులి కీర్తన,ఎల్ల చరణ్ లకు ట్రస్ట్ ఆర్థిక భరోసా ఇచ్చింది. ఆరు ఏళ్ల పాటు అండగాఈ ఇద్దరు విద్యార్థులు తమ ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసే వరకు ప్రతి నెలా రూ. 3,000 చొప్పున స్కాలర్‌షిప్ అందజేస్తామని ట్రస్ట్ ప్రతినిధులు ప్రకటించారు. ఒక్కొక్క విద్యార్థికి మొత్తం రూ. 2,16,000 ఆర్థిక సాయం అందనుంది. తొలి విడతగా ఒక్కొక్కరికి రూ. 9 వెల చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా ట్రస్ట్ అధ్యక్షులు హింగె శివం,ఉపాధ్యక్షులు సుమన్ శర్మ, సభ్యులు వెంగలి రవి,జనగామ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు.

# ముఖం చాటేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**పదవులు అమ్ముకున్నాడు కాబట్టే సవాల్ ను స్వీకరించలేకపోతున్నాడు**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి**

**వాస్తవం : మనోహరాబాద్:**

మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని రోజులుగా మాజీ ఎమ్మెల్యే తుమకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తూ నామినేటెడ్ పదవులను అమ్ముకుంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకులను కార్యకర్తలను లెక్కచేయకుండా అవమానిస్తూ ఏకపక్ష ధోరణితో ముందుకు సాగుతున్నారని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటూ గజ్వేల్ నియోజకవర్గంలో దౌర్జన్యంగా భూ కబ్జాలు చేస్తూ,పదవులను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడని మండిపడ్డారు. డబ్బుల కోసం పదవులు అమ్ముకున్నావని నిరూపిస్తా.?దమ్ముంటే నాచారం లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి రా..ఇద్దరం తడి బట్టలతో గర్భగుడిలో ప్రమాణం చేద్దాం అంటూ రెండు రోజుల క్రితం మహిపాల్ రెడ్డి నర్సారెడ్డికి సవాల్ విసిరారు. సవాల్ నేపథ్యంలో చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సుమారు 2000 మందితో శుక్రవారం నాచారం దేవస్థానానికి మండల శివారులోని ఆర్ బి గెస్ట్ హౌస్ నుండి బైక్ ర్యాలీగా బయలుదేరుతుండగా సిఐ వెంకట్ రాజ్,ఎస్ఐ సుభాష్ గౌడ్ లు పోలీస్ సిబ్బందితో ఆర్



బి గెస్ట్ హౌస్ కి చేరుకొని మహిపాల్ రెడ్డిని నాచారం దేవస్థానానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. అనంతరం మహిపాల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి డబ్బుల కోసం నామినేటెడ్ పదులను అమ్ముకున్నాడు కాబట్టే సవాల్ ని స్వీకరించలేకపోతున్నాడు అని పేర్కొన్నారు. మా ఓట్లతో గెలిచి ఇప్పుడు మా మీద పెత్తనం చలాయిస్తున్నావా అంటూ విమర్శించారు. సిద్దిపేట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఉంటూ హరీష్ రావు కోవర్టుగా పనిచేస్తున్నాడని సభ ముఖంగా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లపై ఉన్న గౌరవంతో లా అండ్ ఆర్డర్కి ఇబ్బంది కాకుండా ఉండాలన్న ఉద్దేశంతో పోలీసుల మాటకు విలువ ఇచ్చి నాచారం దేవస్థానానికి వెళ్లకుండా ఉన్నాను అని అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పార్టీ కార్యకర్తలను నాయకులను కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయమని సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్,మనోహరాబాద్ మండలాల అధ్యక్షులు,సర్పంచులు,ఉప సర్పంచ్లు,నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మోడల్ స్కూల్ అసిస్టెంట్ కుక్**

# పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



**వాస్తవం : ధర్మారం**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం నందుఅసిస్టెంట్ కుక్ /హెల్పర్ పోస్టుకు పూర్తిస్థాయిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను తేదీ :18/07/2026 నుండి 20/07/2026 వరకు స్వీకరించనున్నట్లు మండల విద్యాధికారి పి. ప్రభాకర్ తెలిపారు. ఇట్టి పోస్టులకు ధర్మారం మండలంలో నివసిస్తున్న 7వ తరగతి ఉత్తీర్ణత పొంది, 25 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగిన బిసి -ఏ కులానికి చెందిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. మహిళా అభ్యర్థులు తమ యొక్క బయోడేటా ఫారంతో పాటుగా ఆధార్, కులము,నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటుగా తరగతి 7వ తరగతి పాస్ )సర్టిఫికెట్ జత చేసి తెలంగాణ మోడల్ స్కూల్ వసతిగృహం క్యారెతకర్ /వార్డెన్‌కి ఉదయం 10.00ల నుండి సాయంత్రం 4.00 గంటలలోగా దరఖాస్తులు సమర్పించాలని తెలియజేశారు.

# మెయింటెనెన్స్ పేరుతో మోసమా?

**పోలీసులకు మెకానిక్‌ల సంఘం ఫిర్యాదు**

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణంలో "దక్కన్ బైక్ సర్వీసెస్" పేరుతో వాహనాలకు ఏడాది మెయింటెనెన్స్ పేరుతో సభ్యత్వ రుసుము వసూలు చేస్తు వినియోగదారులను మోసగిస్తున్నారని ఆరోపిస్తూ వేములవాడ టూ-వీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శుక్రవారం టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వాహనదారుల నుంచి ఏడాదికి రూ.1,000 సభ్యత్వ రుసుము తీసుకుని మెకానిక్ చార్జీలు, మిగతా విడిభాగాలకు మాత్రమే డబ్బులు చెల్లించాలని చెప్పడం ద్వారా ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి ప్రకటనలు వినియోగదారులను తప్పుదారి పట్టించే అవకాశం ఉందని ఆరోపించారు. అంతేకాకుండా ఇలాంటి సభ్యత్వ పథకాల వల్ల వేములవాడ పట్టణంలో ఎన్నో ఏళ్లుగా జీవనోపాధి సాగిస్తున్న సుమారు 100 మంది ద్విచక్ర వాహన మెకానిక్ కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. సంబంధిత సంస్థకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.



# దేవాదాయ శాఖలో చారిత్రాత్మక నియామకాలు

**రాష్ట్రవ్యాప్తంగా 191 పోస్టులకు నియామక పత్రాల ప్రదానం**

**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి**

**ఆలయానికి 21 పోస్టుల కేటాయింపు**

**వాస్తవం: వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ చరిత్రలో తొలి సారిగా రాష్ట్రవ్యాప్తంగా 191 పోస్టులను భర్తీ చేస్తూ నియామక పత్రాలను అందజేశారు.రవీంద్ర భారతిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ ఎం హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి ప్రత్యేక చొరవతో నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి 21 పోస్టులు కేటాయించారు. వీటిలో 11 పరిచారకులు, 2 వైష్ణవ అర్చకులు, 2 తమ్మల అర్చకులు ,ఒక అసిస్టెంట్ కుక్, ఒక శృతి వాద్యకారుడు, 2 డోలు వాద్యకారులు, 2 సన్నాయి వాద్యకారుల పోస్టులు ఉన్నాయి. దాదాపు 14 సంవత్సరాల తరువాత దేవాదాయ ధర్మాదాయ శాఖలో భారీ స్థాయిలో నియామకాలు చేపట్టడం విశేషం. ఆలయాల్లో నెలకొన్న సిబ్బంది కొరతను అధిగమించడంతో పాటు అర్చక వ్యవస్థను బలోపేతం చేయడం, సాంప్రదాయ వాద్య కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నియామకాలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు.నియామక పత్రాలు పొందిన అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరయ్యేందుకు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి, భోజన వసతి సహా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించింది. ఈ సందర్భంగా దేవస్థానం ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ఎంపికైన అభ్యర్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తరపున హాజరైన ఉన్నతాధికారులకు స్వామివారి శేషవస్త్రం, లడ్డుప్రసాదాలను అందజేసి ఘనంగా సత్కరించారు.హిందు దేవాలయాల అభివృద్ధి, ధార్మిక సేవల విస్తరణ, ఆలయ సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడే ఈ 191 నియామకాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతాయని పలువురులు అభిప్రాయపడ్డారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**వాస్తవం : సిరిసిల్ల**

జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని ఆర్మ్‌డ్ రిజర్వ్ స్టోర్స్ విభాగాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టోర్స్ రికార్డుల నిర్వహణ విధానాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.అనంతరం ఆర్ఐ స్టోర్స్‌లో పోలీసు శాఖకు సంబంధించిన సామగ్రి నిల్వలు,వాటి సంరక్షణ, పోలీస్ స్టేషన్లకు పంపిణీ విధానాలను పరిశీలించారు.స్టోర్స్‌లోని వస్తువుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ రికార్డులను నిర్వహించాలని,అవసరమైన సామగ్రి ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టోర్స్ కార్యాలయ పరిసరాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని , రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని,స్టోర్స్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, ఎస్ఐ లు రాజు, స్టార్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లెల్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వాస్తవం : తంగళ్ళపల్లి**



తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో కోడి అంతయ్య, ఎన్ 5 టి జి టెక్నాలజీ సంస్థ ఫౌండర్ అంకారపు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్దఎత్తున హాజరై ఉచిత వైద్య సేవలను పొందారు. సాధారణ వైద్యం, కంటి,దంత, ఈఎన్టీ పరీక్షలతో పాటు కంటి సమస్యలపై వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సలహాలు, చికిత్స సూచనలు అందించారు. అవసరమైన రోగులను తదుపరి చికిత్స, కంటి ఆపరేషన్ల కోసం గుర్తించారు.ఈ సందర్భంగా కోడిఅంతయ్యలిమాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఎన్ 5 టి జి టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల నుంచి లభించిన విశేష ఆదరణ తమకు మరింత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందన్నారు. భవిష్యత్తులో కూడా ఆరోగ్యం, విద్య, సామాజిక సేవలకు సంబంధించిన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ వైద్య శిబిరానికి సేవలందించిన శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ డా. భానుచందర్, ఆపిల్ డెంటల్ హాస్పిటల్ డా. శ్యాంసుందర్ రెడ్డి, శ్రీకృష్ణ ఈఎన్టీ కేర్ హాస్పిటల్ డా. మోహనకృష్ణతో పాటు కంటి ఆపరేషన్లకు సహకరించిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారితో మాట్లాడి ఉచిత కంటి ఆపరేషన్ కూడా ఏర్పాటు చేయడం జరిగినది. అని తెలిపారు. ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైద్య బృందం రోగులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించి, జీవనశైలిలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లెల్ల గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్, ఉప సర్పంచ్ మొగిలి కరుణాకర్, సింగిల్ విండో చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, పూసలవెల్లి సరస్వతి, మాజీ సర్పంచ్ మాట్ల మధు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పబ్బతి విజయేందర్ రెడ్డి, పప్పు రామలక్ష్మి మహిళా సమైక్య సంఘం వివో, కోమటి రాజు రెడ్డి టీచర్, మాజీ సర్పంచ్ పోరండ్ల మురళీధర్, దళిత సంఘాల నాయకులు మాట్ల శంకర్, మాజీ ఉప సర్పంచ్ సతీష్ తదితరులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

**కోటపల్లిమండల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా**

## పిల్లి సమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నిక



**వాస్తవం : చెన్నూర్ ఆర్ సి**

కాపు సంఘం అధ్యక్షుడుగా రాంపూర్ గ్రామానికి చెందిన పెల్లి సమ్మయ్య శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు నా మీద పెట్టిన ఈ బాధ్యతను న్యాయపక్షంగా నడుచుకుంటానని మీ అందరి దీవెనలు ఉండాలని అన్నారు నూతనంగా ఎన్నికైన పెల్లి సమ్మయ్యను పలువురు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా**

# కట్కూరి కోటేశ్వర్ గౌడ్



**వాస్తవం : రాజేంద్రనగర్**

శంషాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ ఎంపికయ్యారు. శుక్రవారం శంషాబాద్ వర్ధమాన్ కాలేజీ ఆడిటోరియంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు మండలంలోని సర్పంచులందరూ ఒక ఫోరం గా ఏర్పడి అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటూ శంషాబాద్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని కోటేశ్వర్‌గౌడ్ తెలిపారు. అనంతరం మిగతా సభ్యులందరూ కలిసి పూర్తిస్థాయి కమిటీకి ఏకీభవించారు. ఇందులో భాగంగా కార్యనిర్వాహణ అధ్యక్షులుగా రవినాయక్, ఉపాధ్యక్షులుగా ఎలుగాని ప్రభాకర్ గౌడ్, అంకెం శ్రీలత రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్ నాయక్,కార్యదర్శులు మౌనిక ఆంజనేయులు ముధిరాజ్,లక్ష్మీ లింగం,కోశాధికారిసుభాష్,సలహాదారులుగా ముదావత్ బిఖ్యానాయక్,బిక్షపతి రెడ్డినియమితులయ్యారు.

# 24 గంటల్లో దొంగతనం కేసును చేధించిన ఎల్లారెడ్డిపేట పోలీసులు

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇంట్లో దొంగతనానికి యత్నించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు 24 గంటల్లోనే గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రుద్రోజు భాగ్య (35), భర్త సత్తయ్య, కుటుంబ సభ్యులతో కలిసి గత రెండు నెలలుగా గుండారం గ్రామంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 14న సత్తయ్య తన స్వగ్రామమైన తిమ్మాపూర్‌లోని ఇంటికి వెళ్లి చూడగా ఇంటి తాళం పగులగొట్టబడింది. ఇంట్లోని బీరువా తాళం పగులగొట్టేందుకు ప్రయత్నించిన ఆనవాళ్లు కనిపించినప్పటికీ, బీరువా తాళం పగలకపోవడంతో ఎటువంటి నగదు, వస్తువులు చోరీ కాలేదు.ఈ ఘటనపై రుద్రోజు భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట ఎస్సై కె. రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా బొప్పాపూర్ గ్రామానికి చెందిన గుగ్గిళ్ల నరేష్ (28), తండ్రి బాలయ్య, మరియు గుగ్గిళ్ల బాలకిషన్ (33), తండ్రి దేవయ్యలను నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు.నిందితులను గౌరవ న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, ఇద్దరికీ న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.కాగా, గుగ్గిళ్ల నరేష్ గతంలో గంభీరావుపేట,ఎల్లారెడ్డిపేట మండలాల్లో నమోదైన దొంగతనం కేసుల్లో జైలుశిక్ష అనుభవించినట్లు పోలీసులు తెలిపారు.దొంగతనం కేసును అత్యంత వేగంగా,చాకచక్యంగా చేధించిన ఎల్లారెడ్డిపేట ఎస్సై కె.రాహుల్ రెడ్డి,పోలీసు సిబ్బంది బాబయ్య, రాజేందర్‌లను ఎల్లారెడ్డిపేట సీఐ ఓ.వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించారు.

# రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా

### అభివృద్ధి పనులలో ప్రజలకు

### ఇబ్బందులు తలెత్తకుండా శ్రద్ధ వహించాలి

**వాస్తవం : చిగురుమామిడి**



అభివృద్ధి పనులలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా పేర్కొన్నారు. కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో ఆయా గ్రామాల ప్రజలకు వాహనదారులు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి, చిన్న ముల్కనూరు గ్రామాల గుండా జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా పరిశీలించారు.ఈ సందర్భంగా రహదారి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు,సంబంధించిన భూ సర్వే,అలైన్‌మెంట్ పనులను పరిశీలించారు.ఫేజ్-1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.రహదారి నిర్మాణంలో భాగంగా ఆయా గ్రామాలలో రోడ్డుకు అడ్డుగా వచ్చే నివాస గృహాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటే ప్రత్యామ్నాయంగా బైపాస్ మార్గాల ఏర్పాటు సాధ్యమా?అనే అంశాలపై సమగ్రంగా పరిశీలించాలని అధికారులకుసూచించా రు.అవసరమైతే గ్రామ సభలు నిర్వహించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి,అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని,భూఅసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు.అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రజల ఇళ్లకు,జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా వారి వెంట అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీఓ షర్మిల,చిగురుమామిడి తహసీల్దార్ కనకయ్య, ఆర్ అండ్ బి డీఈ కిరణ్,ఏఈ సురేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు,తదితరులున్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

### పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పంపిణీ



**వాస్తవం : పటాన్ చెరు**

ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ డివిజన్ కి చెందిన కూరపాటి రేణుక గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు.ఈ మేరకు మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు.అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ర్యాగింగ్ చేయడం చట్టపరమైన నేరం

### చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి పర్శరాములు

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**




ర్యాగింగ్ వల్ల విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, ర్యాగింగ్ చేయడం చట్టపరంగా శిక్షార్హమైన నేరమని, ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి పర్శరాములు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రి డిగ్రీ ,పీజీ కళాశాలలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి పి నీరజ, కార్యదర్శి, పి లక్ష్మణాచారి సమన్వయంతో విద్యాసంస్థల్లో "ర్యాగింగ్ అనే సామాజిక దుష్ప్రవర్తనను పూర్తిగా నిర్మూలించాలి" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మణా చారి మాట్లాడుతూ.... ర్యాగింగ్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరారు. కొత్తగా చేరిన విద్యార్థులు భయపడకుండా విద్యను అభ్యసించే వాతావరణాన్ని కల్పించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు పరస్పరం గౌరవం, స్నేహభావంతో మెలగాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, మత్తు పదార్థ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, కుంట శ్రీనివాస్, బూర మధుసూదన్, పారా లీగల్ వాలంటీర్ సింధుజ, కళాశాల ప్రిన్సిపల్ ప్రతిభ,అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### పటాన్ చెరులో సర్ ప్రక్రియను పరిశీలన చేసిన

# రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**వాస్తవం : పటాన్ చెరు**

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పటాన్‌చెరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు సంగారెడ్డి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), పటాన్‌చెరు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (జు=గా), పటాన్‌చెరు మరియు అమీన్‌పూర్ తహసీల్దార్లు, అమీన్‌పూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, ఖామీ అమరేందర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా అధికారులు పలు పోలింగ్ బూత్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అమీన్‌పూర్ పరిధిలోని సుల్తాన్‌పూర్, ఐలాపూర్ గ్రామ పోలింగ్ కేంద్రాలను, అలాగే పటాన్‌చెరు పరిధిలోని పాత జీహెచ్ఎంసీ పోస్ట్ ఆఫీస్, ముత్తంగి పోలింగ్ బూత్‌లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్వయంగా తనిఖీ చేసి, అక్కడ అందుబాటులో ఉన్న వసతులు, ఓటరు నమోదు ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం పటాన్ చెరు తహసీల్దార్ కార్యాలయంలో సహాయ ఓటరు నమోదు అధికారులతో సీఈఓ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల సంఘం పెంచిన గడువును దృష్టిలో ఉంచుకుని.. సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### సీఈఓ డీఈఓ రమేశ్

### పనుల నాణ్యత బాగుంది గడువులోగా

### అందుబాటులోకి తీసుకురావాలి

**వాస్తవం : మద్దూరు**



మండల పరిధిలోని నర్సాయపల్లి, పిట్టలగూడెం గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం సీఈఓ, డీఈఓ రమేశ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నర్సాయపల్లిలో నిర్మాణంలో ఉన్న వీఓ భవనం,గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆయన నిశితంగా తనిఖీ చేశారు.అనంతరం పిట్టలగూడెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్, గ్రామంలో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల నాణ్యత పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం రమేశ్ మాట్లాడుతూ..గ్రామాల్లో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణంలో ఉన్న వీఓ భవనాన్ని,గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని నిర్దేశిత గడువులోగా,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు.నిర్మాణాల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.పర్యటనలో భాగంగా పిట్టలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆయన, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మద్దూరు మండల ఎంపీడీవో రామ్మోహన్,గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి భాస్కర్,పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్టుల సంక్షేమ సంఘం
Regd No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**స్వీయ రక్షణతో కుటుంబ క్షేమంకు ప్రతి ఒక్కరు**

**హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి**

**నాంపెల్లి నుండి అనుపురం ప్రధాన రహదారిపై చెట్లకు**

**రేడియం స్టిక్కర్స్ ఏర్పాటు**

**జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం : వేములవాడ**

రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, అప్రమత్తతతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు.అరైవ్.... అలైవ్ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు, వాహనదారులకు, ప్రజాప్రతినిధులకు నాంపెల్లి వద్ద గల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.జిల్లాలో జనవరి నుండి ప్రతి నెల అరైవ్.... అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.రోడ్డు ప్రమాదాలకు 80 శాతం ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ స్పీడ్స్,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్ డ్రైవింగ్ అని అన్నారు.ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ఇటీవలి కాలంలో జరిగిన ప్రమాదాలు ముఖ్యంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్ట్ ఉపయోగించకపోవడం వల్ల జరిగాయన్నారు.హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం పోలీసుల కోసం కాదని, స్వీయ రక్షణతో పాటు కుటుంబ సభ్యుల భద్రత కోసం తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ప్రతి వాహనదారునిపై ఉందన్నారు.ప్రధాన రహదారుల వెంబడి ఉన్న చెట్లకు రేడియం స్టిక్కర్స్ ఏర్పాటు చేయడం,తరచు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో రబ్బర్ స్ట్రిప్స్, ఇసుక డ్రంబులు బారికెడ్స్, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు.ప్రమాదంలో గాయపడిన వారిని గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి చేర్పిన వారికి ప్రభుత్వం రూ.25,000 ప్రోత్సాహక నగదు అందజేస్తోందన్నారు.అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి నాంపెల్లి నుండి





అనుపురం గ్రామం వరకు ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెట్లకు రాత్రి సమయంలో వాహనదారులకు ములములుపులు స్పష్టంగా కనిపించేలా రేడియం స్టికర్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సిఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, కట్ల రవీందర్, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాల ఆన్ లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఈఆర్ఓ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**

**వాస్తవం: రాజేంద్రనగర్**

ఓటరు నమోదు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియతో పాటు ఎన్యుమరేషన్ ఫారాల ఆన్లైన్ ను వేగవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ), జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఏఈఆర్ మల్లారెడ్డి, సూపర్వైజర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గం పరిధిలో 6,35,283 మంది ఓటర్లుండగా, 6,35,281 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.సకాలంలో వారి ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వాటిని త్వరతగతిన ఆన్ లైన్లో నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు 2,39,653 మంది ఓటర్లకు చెందిన ఎన్యుమరేషన్




ఫారాలను సిబ్బంది తీసుకున్నట్లు తెలిపారు. తదనంతరం ఆన్లైన్ ప్రక్రియ జరిగిందన్నారు.అత్తాపూర్ సర్కిల్ లో..అత్తాపూర్ సర్కిల్ లోని 249 పోలింగ్ బూత్ లలో 2,93,744 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 1,03,479 మంది ఓటర్లకు సంభందించిన ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్ లైన్ చేయడం జరిగిందన్నారు. మిగతా 1,90, 265 ఓటర్లకు సంబందించిన ఎన్యుమరేషన్ ఫారాలను కూడా సకాలంలో పూర్తి చేసి ఆన్లైన్లో నమోదు చేయవలసిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం అధికారులు, సిబ్బంది ప్రతి రోజు కష్టపడి పనిచేయాలన్నారు.

## ఆన్ లైన్ బెట్టింగ్‌కు పాల్పడి
# దొంగతనాల వైపు



**వాస్తవం : బాన్సువాడ**

బాన్సువాడ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో బంగారు గొలుసు దోపిడీకి పాల్పడ్డ దొంగను పోలీసులు చేదించి పట్టుకున్నారు. వివరాలకు వెళితే.... బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి తెలిపిన ప్రకారం. నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామానికి చెందిన బత్తుల మునీశ్వర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తూ,ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడి సుమారు రూ. 12 లక్షల వరకు అప్పు కావడం తో ఏమీ తోచక దొంగతనాల వైపు దృష్టి మళ్లించాడని అన్నారు. బాన్సువాడ పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన బెజ్జగం రమేష్ కిరాణా షాపు నడిపిస్తుండగా, ఎక్సైజ్ పోలీసు నంటు మునీశ్వర్ కిరాణా షాప్ కి వెళ్లి రమేష్ మెడలో నుంచి గొలుసును దొంగిలించి పరారయ్యాడన్నారు. ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి కొంత నగదు అప్పు తీర్చగా మిగిలిన 42,000 డబ్బులు తీర్చేందుకు దొంగతనానికి యత్నించినట్లు తెలిపారు. బాన్సువాడ సిఐ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శాఖ చట్టంతో మునీశ్వర్ను పట్టుకొని అతని వద్ద నుంచి సుమారు రెండున్నర తులాల బంగారం గొలుసు, ఒక సెల్ ఫోన్, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 24 గంటల్లోనే పట్టుకున్న ఇన్స్పెక్టర్‌తో పాటు,క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్,కానిస్టేబుళ్లు కానిస్టేబుల్ లో పాండురంగ, సుదర్శన్ రావు, పృథ్వీరాజులను అభినందించారు. ఇండ్ల వద్ద వ్యాపార సముదాయాల వద్ద ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించి నట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

# చోరీ కేసును చేదించిన బిచ్కుంద పోలీసులు

**ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్టు**

**వాస్తవం : కామారెడ్డి**

బిచ్కుంద మండలంలో పోలీసులు చోరీ కేసులు చేదించారు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం. బిచ్కుంద గ్రామానికి చెందిన వ్యాపారి షేక్ షాదుల్ తన షాపుకు తాళం వేసి వెళ్లగా రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు షట్టర్ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. షాపులో ఉన్న సుమారు పదివేల విలువైన వివో మొబైల్ ఫోన్లు అపహరించారు. దర్యాప్తులో భాగంగా బిచ్కుంద ఎస్సై రాజు తో పాటు పోలీస్ సిబ్బంది అయ్యప్ప టెంపుల్ ప్రాంతంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో మోటార్ సైకిల్ పై అనుమానాస్పదంగా వెళుతున్న ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా పారిపోవడానికి ప్రయత్నించారన్నారు. వారిని అదుపులోకి తీసుకొని వెళ్లి విచారించగా చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నారన్నారు. కొంచెం గౌరీ అలియాస్ రవి, మురళి ప్రధానులు దొంగతనానికి పాల్పడినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ కి చెందిన రవి గతంలో షాబాద్, చౌదరి గూడెం,




పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. మెదక్ జిల్లా చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన మురళి ప్రధాన్ కు నేర చరిత్ర ఉందని అన్నారు. మొబైల్ ఫోన్లతో పాటు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్ఐ రాజు మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.రాత్రి సమయంలో ఇల్లు దుకాణాలకు బలమైన తాళాలు వేసుకోవడంతో పాటు వీలైనంత వరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# జర్నలిజానికి చీడ..
# నివారించకపోతే ఆగమే

**తన పేరు తనే రాసుకోలేనివారికి అక్రిడేషన్లా?**

**జారీ చేసిన ప్రతీ అక్రిడేషన్ కార్డుపైన విచారణ చేయాలి**

**నకిలీల ఏరివేత సాధ్యమయ్యేనా?**




జర్నలిజం రోజురోజుకు అనేక కొంత పుంతలు తొక్కుతోంది.అనేక విద్దూరాలకు,వికారాలకు నెలవవుతోంది.ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య వారధిగా ఉండే దశ నుంచి ఎవరికి ఏ శిక్షపడాలో, ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి రావాలో, జనాలు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించే తీర్పులిచ్చే దశలోకి పాత్రికేయం చేరడం గమనార్హం. ఒకప్పుడు సమాజహితమే మీడియా ప్రధాన ధ్యేయంగా ఉండేది. గడిచిన ఐదేండ్ల నుంచి జనం ఎటుపోతే మనకేంటి? మనకు కావాల్సింది సంచలనం..ఇచ్చే వార్తలో ఖచ్చితత్వం, పాఠకుల విశ్వసనీయత అనవసరం...కావాల్సిందల్లా సంచలనమే. ఏమీ లేకున్నా.. ఏదో జరిగిపోయినట్లు..అన్నీ జరిగినా ఏమీ జరగనట్లు ద్విపాత్రాభియనం చేయడంలో ఇప్పటి మీడియాని మించినవారు లేరు.ప్రజలు ఏం కోరుకుంటున్నారో మీడియాకు అనవరం..తాము ఏం చెప్పాలనుకుంటున్నారో..ఎవరిని ఆకాశానికెత్తాలనుకుంటున్నారో లేక ఎవరికి బురద పూయాలనుకుంటున్నారో అన్నదే నేటి మీడియాకు అత్యంత ప్రాధాన్యత కల అంశం.ఇందుకు సంబంధించిన ఒక ఉదాహరణను చూద్దాం...కరోనా సమయంలో పుట్టుకొచ్చి ఓ రంగుల పత్రికగా జనాల్లో ముద్రపడిన ఓ పత్రికలో జరిగిన సంఘటన గురించి ఓ మిత్రుడు నాతో పంచుకున్న విషయం ఇది.ఆ పత్రిక ఏర్పడిన నాటి నుంచి విషయం లేకున్నా పత్రికలో వార్తలను అందంగా డిజైన్ చేసి వైరల్ చేసుకోవడం ఆ పత్రిక ప్రత్యేకత.ఈ ఫార్ములాతోనే ఆ పత్రిక ఓ స్థాయిలోకి చేరింది.విషయం ఏమీ లేకున్నా..ఆ పత్రికలో వచ్చే వార్తలు ఇలా ఉంటాయి..కరుడుగట్టిన బీఆర్ఎస్ నేత కారు దిగుతున్నారని వార్తని మంచి మేకప్‌తో తీర్చిదిద్ది జనంలోకి వదులుతారు.వందలాది మందితో ఆ వార్త పేపర్ కటింగ్‌ని అన్ని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తారు.ఈ వార్తలో నిజానిజాల సంగతి ఆ పత్రికకు అనవసరం. ఒక వేళ సదరు బీఆర్ఎస్ నేత కారు దిగి ఇంకోపార్టీలోకి చేరితే .. చూశారా...ముందే చెప్పిన మా పత్రిక అంటూ మరో కథనం. ఒకవేళ సదరు నేత కారు దిగలేద నుకో నేను కారు దిగడం లేదు..నా మీద తప్పుడు ప్రచారం..గిట్టని వారు చేస్తున్న ప్రచార ఇది.. కేసీఆర్‌ని నన్ను విడదీయడానికే స్వంత పార్టీ నేతలే చేస్తున్న రాజకీయం ఇది..నా ప్రాణం ఉన్నంతవరకు కేసీఆర్‌తోనే ఉంటా..అంటూ సదరు నేత ప్రెస్ మీట్లు పెట్టి డైలాగ్‌లు విసురుతాడు. వాస్తవానికి కేసీఆర్ సదరు నేతని పట్టించుకోవడం లేదని,ఈ పార్టీలో ఉండి లాభం లేదని అక్కడో ఇక్కడో అన్న మాటలు ఆ నోట ఈనోట ఈ పత్రిక విలేకర్లకు చేరినప్పుడు ఏదో జరిగిపోయినట్లుగా సంచలన కోసం ఇలాంటి కథనాలు అందిస్తారు. ఇప్పుడు ఆ నేత కారు దిగితే అదిగో చూశారా..మా పత్రిక ముందే చెప్పిందంటారు..ఒకవేళ నేను కారు దిగుతల్లేను..అదంతా గిట్టని వారు చేస్తున్న ప్రచారం అని సదరు నేత ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా..ఈ పత్రిక తనది తప్పుడు కథనం అని అంగీకరించరు..కారు దిగి హస్తం గూటికి చేరదామంటే అడ్డుకున్న నేత ఎవరు? అంటూ మరో ఊహాజనిత కథనం అల్లుతారు? ఇదీ ఆ రంగుల పత్రిక జర్నలిజం.ఇలా ప్రతీరోజు ఏదో ఒకటి వండివార్చడం..ఆయన కారు దిగుతున్నారు..ఈయన కాంగ్రెస్‌ని వీడుతున్నారు? ఆయనకి మంత్రి పదవి..ఈయనకి కార్పొరేషన్ పదవంటూ ఏదో ఒక కల్పితాలకు రంగులు,హంగులు హద్దుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఆ పత్రికలో ఒకరోజు సదరు పత్రిక సంపాదకులు కార్యాలయానికి వచ్చే సమయంలో..ఆరోజు కల్పితాలకు రంగులు,హంగులు అద్దే ఉప సంపాదకులు ఖాళీగా ఉండటాన్ని చూసిన సదరు పత్రికా సంపాదకులు..ఏంటయ్యా...ఖాళీగా ఉన్నారు..మీ పని అయిపోయిందా? అని ప్రశ్నించారంట. సార్.. ఈరోజు కల్పితాలకు రంగులు,హంగులు అద్దుదామంటే ఇంకా కల్పితాలు దొరకలేదు సార్ అని సదరు ఉప సంపాదకులు సమాధానం ఇచ్చారంట. ఆ సమాధానం విన్న పత్రిక ప్రధాన సంపాదకులు..ఇందుకు ఎందుకయ్యా..ఆందోళన చెందేది..ఆ నేత ఈ పార్టీలో చేరబోతున్నారు..ఈ నేత ఆయనతో మంతనాలు చేశారంటూ ఏదో ఒకటి వేయండయ్యా? నిజానిజాల సంగతి ఎందుకు? మనం రాసింది నిజం అయితే మేం ముందే చెప్పాం అని రాసుకుందాం..లేకపోతే కాంగ్రెస్‌లోకి ఆ నేత రాకను అడ్డుకున్న ఈ నేత అని రాసుకుందాం.. అని సెలవిచ్చారంట. వాస్తవానికి గతంలో గాసిప్స్ రాసే సినీవార పత్రికలు అనేకం వచ్చేవి.ఈ పత్రికలకు కూడా మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉండేది.చాలామంది వీటిని కొనుక్కుని చదువుకునే వారు.ఈ గాసిప్స్ రాసే పత్రికల కథనాలు చదివే వారు ఆ కథనం నిజం అని పూర్తిగా నమ్మేలా ఈ గాసిప్స్ ఉంటాయి.అంతలా చదివేవారిని నమ్మించేలా ఆ పత్రికల కట్టుకథనాలు ఉంటాయి. ఇలాంటి పత్రికలకు అలవాటుపడిన వారు వాటిని కొనుక్కుని చదువుకుంటూ చదివిన ఆ అబద్ధాలే నిజాలు అనుకుంటూ ఈ అబద్ధాలని పదిమందికి చెప్పుకుంటూ ఉంటారు.ఇదే ఒరవడిలో ఈ రంగుల పత్రిక కూడా తన జర్నలిజం ఫార్ములాని అమలు చేస్తూ ఇప్పుడు అగ్రశ్రేణి పత్రికగా చెలామణి అవుతోంది.అంటే ఇలాంటి జర్నలిజం ఆ ఒక్క పత్రికకో పరిమితం కాలేదు..చాలా పత్రికలు కూడా అదే తోవలో ఉన్నాయి.ఇందులో మంచీచెడుల సంగతి ఆ మీడియాలకు అనవసరం..జనాల్లో మొబైల్ ఫోన్లలో ఆ ప్రతిక వార్తలు వైరల్ కావాలి..అంతే.




ఇక నేటి జర్నలిజం ఎలాంటి పాత్ర పోషిస్తుందో ఈ ఫొటో చూడండి. ఇందులో వార్తకు ఈ ఫొటోకు ఏదైనా సంబంధం ఉందా? ఈ వార్తని అందించిన పత్రిక ఏదో చిన్న పత్రిక అనుకుంటే పొరపాటు..పెద్ద పత్రికగా చెప్పుకుంటున్నారు.పైగా అక్రిడేషన్లు ఉన్న పత్రిక.అక్రిడేషన్లు ఉంటే గొప్ప విలేకర్లు అని చెప్పుకునేవారు ఈ వార్తని ఒక్కసారి గమనించండి.దీపికా పడుకునే అద్భుతమైన నటి..ఇది హెడ్డింగు.ఈ హెడ్డింగుకు ఎలాంటి ఫొటో ఉండాలి? ఆమె గొప్పగా నటించిన దృశ్యం ఉండాలి. కానీ ఇక్కడ దీపికా పడుకునే అర్ధనగ్న ఫొటో పెద్ద సైజులో మంచిగా కటింగ్ చేసి పెట్టడం వెనక ఉద్దేశ్యం ఏంటో? అంటే కేవలం దిగజారిన జర్నలిజం.మనం సమాజానికి మంచి చూపించాల్సిన స్థానంలో చెడును చూపించే మార్గం ఎన్నుకోవడం.ఇక అసలు విషయానికి వస్తే...ఈ వార్తలో ఉన్నది ఏంటి? హేమమాలిని ఆరు దశాబ్దాల సినీ ప్రయాణం గురించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో..మీ బయోపిక్ తీయాల్సి వస్తే..ఎవరిని నటిగా ఎంపిక చేసుకుంటారని కొందరు అడిగిన ప్రశ్నలకు హేమమాలిని సమాధానం ఇస్తూ ఇలా అన్నారు...దీపికా పడుకునే గొప్ప నటి..ఆమె నటిస్తే బాగానే అని హేమమాలిని చెప్పారు. అయితే ఈ వార్తకు హేమమాలిని ఫొటో వేయాలి.దీపికా పడుకునే ఫొటో అనవసరం.అయినా హేమమాలిని ఫొటో వేయకుండా దీపికాపడుకునే అర్ధనగ్న ప్రదర్శన ఫొటో వేసిన ఈ పత్రిక జర్నలిజం ఏం జర్నలిజమో? ఎంత దిగజారుడు జర్నలిజమో కదా..




ఇక మరో ఫొటో చూడండి..డబ్బుల కోసం సినిమాలు చేయను అని తాప్సీ అనే నటి ఏదో ఇంటర్వ్యూలో అన్నది అని ఈ వార్త రాశారు.ఈ వార్త రాయడంలో ఎలాంటి తప్పులేదు..కానీ వార్తకు సంబంధం లేకుండా ఈ ఫొటో అదీ అర్ధ నగ్న ఫొటో వేయ దం ఏంటి? ఆ నటిది ఇంకో మంచి ఫొటో లేదా? అయినా ఇంటర్వ్యూలో మాట్లాడింది అన్నప్పుడు ఇలా నిలబడి తన ప్యాంటు సగం విప్పదీసుకున్న ఫొటో వేస్తారా? ఇదెక్కడి జర్నలిజం? ఈ వార్త,ఈ ఫొటో వేసింది కూడా పెద్ద పత్రికనే..అక్రిడేషన్లు ఉన్న పత్రికనే. కోట్లాది రూపాయలు ప్రభుత్వ నుంచి ప్రకటనల రూపంలో తీసుకుంటున్న పత్రికలే.

జర్నలిజంలో ఒక్క చిన్న బూతుకు తావు లేదని గతంలో పాత్రికేయ వృత్తిలో ఒక నియమం ఉండేది.సమాజం మీద ఎంతో ప్రభావం చూపగలిగే మీడియా సమాజానికి ఆదర్శంగా ఉండాలే తప్ప చెడు మార్గాలకి వేదికలు కారాదనే ఉద్దేశ్యంతో ఉదాహరణకు పసుపునకు మద్దతు ధర అని రాయాల్సి వచ్చే సందర్భంలో పసుపుకు అనే పదంలో బూతు అర్థం ధ్వనిస్తోందని..అందుకే పసుపునకు అని నాటి జర్నలిస్టులు ఖచ్చితంగా రాసేవారు.అదేవిధంగా అనంతపురంకు అని రాసినప్పుడు..అందులో బూతు పదం ధ్వనిస్తోందని అనంతపురానికి అని మార్చేవారు.ఇంత నిజాయితీగా,నిఖార్సుగా నాటి జర్నలిజం ఉండేది.అందుకే ఒక పత్రిక ఉంటే మిత్రులు కోటి ఉన్నట్లే..ఒక పత్రిక ఉంటే పదివేల సైన్యం మనకు ఉన్నట్లేనని పత్రికా వ్యవస్థ ఔన్నత్యాన్ని ప్రసిద్ధ పాత్రికేయులు నార్ల వెంకటేశ్వరరావు ఏనాడో చెప్పారు.ఒక సిరాచుక్క లక్షల మెదళ్లలో కదలిక తేగలుతుందని మహనీయులు కాళోజీ ఏనాడో అన్నారు.ఇలా ఎందరో మహానుభావులు పత్రికలు,మీడియాల గొప్పతనం గురించి కీర్తించారు.అయితే నేడు జరుగుతున్నదేంటి? కేవలం సంచలనం కోసం.. పాఠకుల అటెన్షన్ కోసం ఏదో బ్రేకింగ్‌లు.. అంటూ సంచలనాల వెనక పరిగెత్తే జర్నలిజాన్ని చూస్తున్నాం.ఈ పరిగెత్తే పాత్రికేయంలో మంచీ చెడుల సంగతి అనవసరం.కావాల్సిందల్లా ఒక్కటే మేమే ముందిచ్చాం..మేమే చెప్పాం..మేమే బురద జల్లాం..మేమే భయపెట్టాం..మేమే అంతా చేశాం.. ఇలా స్వంత డప్పుకొట్టుకోవడం.ఏదైనా ప్రభుత్వమో..బాధిత జనాలు ఏమైనా అన్నారంటే మీడియా స్వేచ్ఛ..మీడియా మీద దాడి అంటూ పెద్ద పెద్ద గొంతులేసుకుని విరుచుకుపడటం. జర్నలిజంలో ఏ స్థాయిలో ఉన్నా బూతుకు స్థానమే లేదు.అలా బూతుతో జనాలని ఆకట్టుకోవాలంటే మనం మొదట్లో చెప్పుకున్న గాసిప్స్ వార పత్రికలు నడుపుకుంటే మేలు.ఆసక్తి ఉన్నవారు చదువుతారు..లేని వారు పట్టించుకోరు.కానీ అగ్రశ్రేణి మీడియాలంటూ..అక్రిడేషన్లు తీసుకుంటూ..కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ప్రకటనల రూపంలో దోచుకుంటూ చివరికి ప్రజలకే బూతును పంచుతామంటే ఎలా? అందుకే ఇప్పటికైనా పెద్ద పత్రికలుగా చెప్పుకుంటున్నవారు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి.పాఠకుల విశ్వసనీయత నిలబెట్టుకోవాలి.సంచలనాల కోసం ఆయన ఆ పార్టీలో చేరుతున్నాడు..ఈయన ఈ పార్టీలోకి వస్తున్నాడు..ఇలా ఏదో ఒకటి జనాల మీద రుద్దకండి. మీరు రాసింది నిజమైతే మేం ముందే చెప్పాం అని గొప్పలు చెప్పుకుంటున్నప్పుడు మీరు రాసింది నిజం కానప్పుడు..మేం చెప్పింది తప్పయింది అని ఎందుకు రాసుకోరు.మీరు రాసింది నిజం కానప్పుడు..మీకు ఆ వార్త ఎలా దొరికింది? ఎవరు చెబితే రాశారు? మరి మీరు ఎక్కడ తప్పు చేశారు? మీరు రాసిన విషయం ఎందుకు నిజం కాలేదు? అనే విషయాలను వివరిస్తూ మీ వార్త మీద మీరే విశ్లేషణ ఎందుకు ఇవ్వరు? ఒకవేళ మీరు రాసింది నిజం అయినప్పుడు మీరు మేం ముందే చెప్పాం అంటూ తాటికాయంత అక్షరాలతో వార్తని వేసుకుంటారు..అదే మీరు చెప్పింది నిజం కానప్పుడు.. అదే స్థాయిలో మా వార్త నిజం కాలేదు...మేం చెప్పింది అబద్ధం అని నిజాయితీగా అంగీకరించకుండా మీరు చెప్పిన అబద్ధాన్ని నిజమే అని ఇంకా నమ్మించడానికి ఆ నేత కారు ఎక్కడానికి అడ్డుపడ్డది ఎవరు? లేక ఆ నేత కాంగ్రెస్‌లో చేరకుండా చక్రం తిప్పిందెవరు? అంటూ మరో కట్టుకథ అల్లడం ఎందుకు? ఇది నిజమైన జర్నలిజమేనా?..గతంలో పత్రికల్లో సవరణ కాలమ్‌లు అని ఉండేవి. తమ పత్రికల్లో ఏదైనా వార్త తప్పుగా ప్రచురణ అయినప్పుడో లేక ఆధారాలు లేకుండా విలేకర్లు రాసినప్పుడు ఆ వార్తలో నిజం లేదని తేలినప్పుడు నిజాయితీగా ఆ వార్త తప్పుగా ప్రచురణ అయిందని అంగీకరిస్తూ ...ఆ తప్పునకు చింతిస్తున్నామని సంపాదకుడు సవరణ కాలమ్‌లో వివరణ ఇచ్చేవారు.ఇది గొప్ప సంప్రదాయం.ఒక తప్పుడు వార్తతో ఎవరైనా ఎంతగా నష్టపోయారో..సమాజంలో తన పరువుకు ఎంత భంగం వాటిల్లిందో అనే విషయంలో తమ తప్పును అంగీకరించి అదే స్థాయిలో సవరణ కాలంలో వివరణ ఇస్తే ఆ పత్రిక ఔన్నత్యం పాఠకుల్లో పెరుగుతుంది. కానీ ఇప్పుడు అలా జరుగుతోందా? నిత్యం ఎన్నో తప్పుడు కథనాలు..బురద జల్లే వార్తలు..డ్యామేజీ స్టోరీలు..వ్యక్తుల గౌరవానికి భంగం కల్గించే వండివార్చే వార్తలు..అన్నీ సంస్థల అధిపతులకు తెలిసే జరుగుతాయి.ఇది పత్రికా ధర్మం కాదని తెలిసినా అడ్డుకోలేని స్థాయిలో పత్రికా సంపాదకుల స్థానం దిగజారింది.అడ్డుకోవాలని చూస్తే క్షణాల్లో తమ పోస్టులు ఖాళీ అవుతాయి. ఎందుకొచ్చిన పత్రికా విలువలు..మన ఉద్యోగం మనకు కావాలనుకునే సంపాదకులే నేడు అధికం.కానీ గతంలో అలా ఉండేది కాదు.చాలా విషయాల్లో యాజమాన్యాల ఆదేశాలను కూడా లెక్కచేయనంతగా కొన్ని నిర్ణయాలు పత్రిక సంపాదకులు తీసుకునేవారు.పత్రికా సంపాదకుల పేరు మీదనే పత్రికలను పాఠకులు ఆదరించేవారు. అంతలా పత్రికా సంపాదకుల స్థానం అత్యున్నతంగా ఉండేది. ఇప్పుడు పత్రికా పెట్టుబడిదారులే సంపాదకుల మీద ఆధిపత్యం చేస్తూ పరోక్షంగా సంపాదకుడి పాత్రను కూడా వారే పోషిస్తున్నారు.అందుకే పత్రికల్లో వార్తల వైపరీత్యాలకు,విద్దూరాలకు కొదవలేకుండా పోతోంది.ఇంకో సందర్భంలో పత్రికా సంపాదకుల పాత్ర మీద పూర్తిస్థాయిలో చర్చించుకుందాం.అయితే నానాటికి జర్నలిజం కట్టుబాట్లు దిగజారుతున్న విషయం ముమ్మాటికీ సర్వత్రా అంగీకరించే వాస్తవమే.ఈ పంథా ఇలానే కొనసాగితే రానున్న రోజుల్లో జర్నలిజంలో కొనసాగాలంటే జర్నలిస్టులే కానక్కర్లేదు.ఎలాంటి పాత్రికేయ విలువలు అక్కర్లేని వారిదే ఈ రంగంలో రాజ్యమవుతోంది.ఇప్పటికే నాన్ జర్నలిస్టులు,రాజకీయ పార్టీల కండువాలు కప్పుకున్నవారు జర్నలిస్టులుగా చెలామణి అవుతున్నారు.జర్నలిస్టులను గుర్తించడానికి అక్రిడేషన్ అనే ప్రామాణికాన్ని తెరమీదకు తీసుకొచ్చిన ప్రభుత్వం పెద్ద తప్పేచే సింది.ఎందుకంటే అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు అనే భావనను ప్రభుత్వమే తీసుకురావడంతో ఇప్పుడు అక్రిడేషన్లు అంగట్లో సరుకుగా మారాయి. రూ.30 నుంచి 50 వేలు చెల్లిస్తే అక్రిడేషన్ దొరుకుతోంది. ఆటోడ్రైవర్లు, చికెన్ కొట్టేవారు,మటన్ కొట్టేవారి చేతుల్లో కూడా నేడు అక్రిడేషన్లు చేరిపోయాయనే ఆరోపణలు ఉన్నాయి.ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిలో జర్నలిస్టు అంటే ఎవరు? ఎవరికి అక్రిడేషన్? అనే విషయమే కాకుండా అసలు జర్నలిస్టుల గుర్తింపునకు అక్రిడేషన్ అనే కొలమాణం అనేది అవసరమా? అనే విషయాల మీద ప్రభుత్వం ఖచ్చితంగా అధ్యయనం చేయాలి. ఇందుకోసం సీరియస్‌గా ఒక విధివిధానాలను రూపొందించాలి.ఏ విధివిధానం రూపొందించినా.. అందులో అంగట్లో అమ్మకాలు అనే ప్రక్రియకు తెరలేవకుండా ఉండాలి.ఉదాహరణకు ఒక శస్త్ర చికిత్స చేయాలంటే అందుకు ఒక ప్రొఫెషనల్ డాక్టరే ఉండాలి.అదేవిధంగా ఒక న్యాయస్థానంలో న్యాయం కోసం వాదించాలంటే గుర్తింపు పొందిన న్యాయవాదే ఉండాలి.చివరికి సాగు చేయాలన్నా సరియైన వ్యవసాయ పనులు వచ్చిన రైతన్నలే చేయాలి.ఇలా ఏ విషయంలోనైనా ఆయా రంగాల్లో నైపుణ్యం ఉన్నవారే చేయగా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పిలవబడుతోన్న జర్నలిజంలో ఉండేవారికి ఎలాంటి నైపుణ్యం అవసరం లేదా? ఎలాంటి శిక్షణ,విద్య అర్హత అక్కర్లేదా? సమాజం మీద అవగాహన ఉండక్కర్లేదా? ఇలా అన్ని విషయాల మీద పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ఓ మార్గదర్శకాలను,విధివిధానాలను రూపొందించి కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెన్ను కాగితం ఇస్తే కనీసం తమ పేర్లు కూడా రాసుకోలేనివారు నేడు పత్రికల అధిపతులుగా, పత్రికల సంపాదకులుగా కొనసాగుతుండటం విచారకరం.ఏది వార్తనో? ఏది లీడో తెలియకుండా? అంగట్లో అక్రిడేషన్లు కొనుక్కుని మేమే జర్నలిస్టులం..మాకు ఇండ్ల జాగలు ఇయ్యాలి? అని రోడ్లెక్కుతున్న వైరీత్యం రోజురోజుకు పెరుగుతోంది.ఏం పనిలేదా? ఎం చదువుకోలేదా? అయితే జర్నలిస్టుగా కార్డు తెచ్చుకో..సంఘంలో పలుకుబడి సంపాదించుకో అనే ధోరణి నానాటికి పెరిగి క్యాన్సర్ కన్నా ప్రమాదంగా తయారయింది. ఇలాంటి చీడలను అరికట్టాల్సిన జర్నలిస్టు సంఘాలు చేతులెత్తేసి ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి భజన చేస్తూ తమ పనులు కానిచ్చుకుంటున్న పరిస్థితి ఉంది.మరోపక్క తమ మాట వినేవారే జర్నలిస్టులనే దరిద్రపు ఆలోచనతో ప్రభుత్వాలు దళారీ జర్నలిస్టు సంఘాల నేతల చెప్పుడు మాటలు వింటూ ఈ పాత్రికేయ వృత్తి గౌరవాన్ని పెంచడానికి ,అభివృద్ధికి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నాయి. త్వరలో జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం..ఇండ్ల జాగలు ఇస్తాం..అంటూ అవే ఊకదంపుడు ప్రకటనలు.. అవే గొప్పలు ప్రభుత్వాలు చెప్పుతుండగా..అవేవీ నెరవేరని తెలిసినా వినతి పత్రాలు ఇస్తూ కొన్ని జర్నలిస్టు సంఘాలు స్వంత ప్రచారం చేసుకుంటున్నాయి. వాస్తవానికి జర్నలిస్టుల సమస్యలు అంటే ఏంటి? వారి హక్కులు ఏంటి? వారికి ఏం కావాలి? అనే విషయం ఎవరికీ తెలియదు. అయితే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని జర్నలిస్టు సంఘాలు వినతి పత్రాలు ఇవ్వడం... త్వరలో జర్నలిస్టు సమస్యలను పరిష్కరిస్తాం అని మంత్రులు చెప్పడం..ఇదే తంతు. వాస్తవానికి కావాల్సింది జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కాదు..జర్నలిజం ఉనికే ప్రమాదంలో ఉంది. ఆ సమస్యకు తక్షణ పరిష్కారం కావాలి. జర్నలిజం అనేదే ఉంటేనా కదా? జర్నలిస్టులనే వారు ఉండేది. ఇప్పుడు జర్నలిజం అనేది మూడొంతులు పార్టీల పాత్రికేయంగా మారిపోయింది.ఒక్కో రాజకీయ పార్టీకి ఒక్కో స్వంత మీడియా..పదుల సంఖ్యలో కొనుకున్న పిల్ల మీడియాలు.ఇలాంటి మీడియాల్లో కార్యకర్తలే ఉంటారు తప్ప జర్నలిస్టులు ఎక్కడ ఉంటారు? ఇలాంటి ముసుగువేసుకున్న పరిస్థితి నుంచి ఇప్పుడు నేరుగా ఎలాంటి ముసుగు లేకుండా పార్టీల కండువాలు కప్పుకునే వారే జర్నలిస్టులుగా ఉంటున్నారు.పొద్దున రాజకీయ పార్టీల కండువాలు కప్పుకోవడాలు..రాత్రివేళ జర్నలిస్టులుగా..అప్పుడప్పుడు జర్నలిస్టు సంఘాల నేతలుగా చెలామణి అవుతున్న దశలోకి చేరిపోయాం.రేపటి రోజున ఇంకెన్ని వైపరీత్యాలు చూడాల్సి వస్తోందో.ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిజాన్నే నమ్ముకుని యేండ్ల తరబడి పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ..అనేక కష్టనష్టాలకోర్చుతూ ఈ వృత్తిని వదలకుండా ఉన్న నిఖార్సయిన పాత్రికేయుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడున్న పరిస్థితులను ఆకలింపు చేసుకోలేక, జర్నలిజంలో వస్తున్న మార్పులను అంగీకరించలేక వందలాంది మంది పాత్రికేయులు ఈ రంగాన్ని వదిలేశారు.జర్నలిజం అంటే కేవలం డబ్బులు సంపాదించే వృత్తి కాదని..అది సమాజానికి ఉపయోగపడే ప్రవృత్తి అని నమ్మేవారి స్థానంలో కేవలం ధనార్జనే ధ్యేయంగా, రాజకీయ పార్టీల ప్యాకేజీల్లో వారికి కొమ్ముకాస్తూ జర్నలిజం ముసుగేసుకుని ఇదే జర్నలిజం అని చెబుతూ ప్రపంచాన్ని నమ్మిస్తూ అసలైన పాత్రికేయాన్ని నాశనం చేస్తున్న పరిస్థితులను ఇప్పటికైనా ప్రభుత్వం,అన్ని జర్నలిస్టు సంఘాలు సీరియస్‌గా గమనించాలి.జర్నలిజం మనుగడ కోసం ఖచ్చితంగా విధివిధానాలను రూపొందించి అక్రిడేషన్ ముసుగులో జర్నలిస్టులుగా చెలామణిలోకి చేరిన నకిలీ పాత్రికేయులను ఏరివేయాలి.ప్రభుత్వం జారీ చేసిన ప్రతీ అక్రిడేషన్ కార్డుపై క్షుణ్ణంగా విచారణ చేయాలి. అక్రిడేషన్ పొందిన వ్యక్తి వ్యక్తిగత వ్యవహారాలతో పాటు అతని చదువు, సమర్పించిన విద్యార్హత సర్టిఫికెట్లు నిజమైనవి అవునా? కాదా? అని పరిశీలించాలి.ఎందుకంటే ఇప్పటికే నకిలీ విద్యార్హతలతో చాలామంది అక్రిడేషన్లు అందుకున్నారు. ఇలాంటి వాటన్నింటిపైన విచారణ చేయాలి. అదే విధంగా అక్రిడేషన్ అందుకున్న వ్యక్తి ఏ మండలం లేదా ఏ జిల్లా ఏ హోదాలో తీసుకున్నారు? తీసుకున్న వ్యక్తి నిజంగా ఆ మండలంలో ఎన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు? ఏ ప్రతికల్లో పనిచేశారు? రాసిన వార్తలు ఏంటి? నిజంగా తను చేసే పత్రిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తోందా? లేదా? అదేవిధంగా అక్రిడేషన్‌దారుకి స్వంత ఇల్లు ఉందా? అతని ఆస్తి ఎంత? ఇలా ప్రతీ అంశంపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. ఇదంత ఏమంత పెద్ద కష్టంకాని విషయమే. ఎందుకంటే జనగణన,కులగణన అని కోట్లాది మంది వివరాలు సేకరించగలిగినప్పుడు కేవలం 30 నుంచి 40వేల అక్రిడేషన్ పొందిన వారి వివరాలను ప్రభుత్వం సేకరించలేదా? ఎందుకంటే ఇప్పుడు ప్రభుత్వం అందజేసిన అక్రిడేషన్‌లలో కనీసం 40శాతం అక్రిడేషన్లు నిజమైన జర్నలిస్టుల చేతిలో లేవన్నది అన్నివర్గాల నుంచి ఉన్న ఆరోపణ.ఒక ఇంట్లో భార్య,పిల్లలకు అక్రిడేషన్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు కూడా అక్రిడేషన్లు,లారీ డ్రైవర్లు,చికెన్ సెంటర్ల నిర్వాహకులకు అక్రిడేషన్లు, కిరోసిన్ దందా నిర్వాహకులు,పీడిఎస్ బియ్యం దందాదారుల చేతిలో అక్రిడేషన్లు..ఇంత దౌర్భాగ్యం ఉన్నప్పుడు దాన్ని సరిచేయలేకపోవడం ప్రభుత్వ వైఫల్యమే.వందల కోట్ల రూపాయలతో ఆ సిటీ నిర్మిస్తాం..మూసీ ప్రక్షాళన చేస్తాం అంటూ అసాధ్యంలా కన్పించే పనులను పూర్తి చేస్తామని ధీమాతో గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం 30 నుంచి 40 వేల వరకు జారీ చేసిన అక్రిడేషన్లపై నిజాయితీగా నిష్పక్షపాతంగా ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా విచారణ చేసి జర్నలిజాన్ని కాపాడలేరా? ఇందుకు జర్నలిస్టు సంఘాలు సహకరించలేవా? ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిజాయితీగల అధికారులతో కమిటీ వేసి ఒక్క నెలరోజుల లోపే అక్రిడేషన్ పొందిన నకిలీ విలేకర్ల ముసుగులను తొలగించవచ్చు.అలా చేసే దమ్ము ఈ ప్రభుత్వాలకు ఉందా? అనేది ప్రశ్నార్థమే.ఇలాంటి చర్యలకు సహకరించే ధైర్యం, నిజాయితీ జర్నలిస్టు సంఘాలకు ఉందా? ఉంటే ముందుకు వచ్చి జర్నలిజాన్ని కాపాడుకోవాలి.అలా కాకుండా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి అంటూ వినతిపత్రాలు అందిస్తూ ఫొటోలకు ఫోజులిస్తే ఏం లాభం? ఓ పక్క ఇండ్లే కాలిపోతుందిరా మహా ప్రభో అంటే ఇంకేదో ఇవ్వండి అన్నట్లుగా ఉంది కొన్ని జర్నలిస్టు సంఘాల పరిస్థితి. ఇప్పటికైనా నానాటికి దిగజారుతున్న పాత్రికే ప్రతిష్ఠ మనుగడను నిలబెట్టడానికి ప్రభుత్వం,జర్నలిస్టు సంఘాలు కలిసికట్టుగా ప్రయత్నించాల్సిన సమయం ఇదే.లేదంటే నిజమైన పాత్రికేయుల స్థానంలో దొంగలు,దోపిడీదారులదే రాజ్యం అవుతుంది.తస్మాత్ జాగ్రత్త..

మానసాని కృష్ణా రెడ్డి
9618616110